## తిరుచానూరులో పట్టపగలే చోరీ



తిరుచానూరు, జూన్ 15 ప్రభాతవార్త
తిరుచానూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో పట్టపగలు చోరీ జరిగింది. సుమారు 89 గ్రాముల బంగారం, 150 గ్రాముల వెండి నగలు అపహరణ గురైంది. ఈ ఘటన ఆదివారం మధ్యాహ్నం జరిగింది. పోలీసుల కథనం మేరకు తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వర్షా విశ్వనాథ నగర్ లో ఆదివారం మధ్యాహ్నం దేవి,రంజిత్ కుమార్ కుటుంబ సభ్యులు సమీపంలోని బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వచ్చే లోపల తలుపు తాళం పగలగొట్టి చోరీ చేశారని తెలిపారు. సుమారు 89 గ్రాము బంగారం, 150 గ్రాముల వెండి చోరీ చేశారు. దేవి ఫిర్యాదు మేరకు ఎస్.ఐ అరుణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
30 వార్త వసంతోత్సవం 1996 2026

## స్టాప్ డయేరియల్ క్యాంపెయిన్ పోస్టర్ల ఆవిష్కరణ



చిత్తూరుహెల్త్, జూన్ 15 ప్రభాతవార్త:
జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న స్టాప్ డయే రియల్ క్యాంపెయిన్ పోస్టర్ల, బ్యానర్లను కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆవిష్కరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైద్య శాఖ అధికారులు కలెక్టర్‌ను సోమవారం కలిశారు. కలెక్టర్ మాట్లాడుతూ 0-5 సంవత్సరాల లోపు పిల్లల్లో విరేచనాల కారణంగా సంభవించే మరణాలను కట్టడి చేయడానికి ప్రభుత్వం ప్రతి ఏడాది జూన్ 16 నుండి 31వ తేదీ వరకు ఈ ప్రత్యేక కార్యక్రమంను నిర్వహిస్తుందన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య వెల్‌నెస్ సెంటర్లు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేకంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ కార్నర్లు ఏర్పాటు చేసిన ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ హనుమంతరావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మాంజలిదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తగ్గని రద్దీ

## శ్రీకాళహస్తి ఆలయంలో రాహుకేతు పూజలకు ఆన్‌లైన్ కష్టాలు
### అవస్థలు పడుతున్న భక్తులు-పట్టించుకోని అధికారులు



శ్రీకాళహస్తి, జూన్ 15 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. రాహుకేతుదోష నివారణ పూజలకు భక్తులు అధికమవుతున్నారు. అయితే వచ్చిన భక్తులకు ఆన్‌లైన్ కష్టాలు వెంటాడుతున్నాయి. దీనికి తోడు అధికారులు కూడా పట్టించుకోకపోవడంతో తిప్పలుపడుతున్నారు. సోమవారం సాధారణంగా ఉదయం మాత్రమే పూజలు జరిగేవి. సోమవారం కూడా సాయంత్రం వరకు భక్తులు తగ్గలేదు. సోమవారం ఆలయాధికారులు అందించిన సమాచారం మేరకు 25వేల మంది దర్శనం చేసుకున్నట్లు సమాచారం. అలాగే రాహుకేతుదోష నివారణ పూజలు ఏడువేలు జరిగాయి. ఇక సాయంత్రం జరిగే మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలకు కూడా 16 జరిగాయి.

**ఆన్‌లైన్‌కు అలవాటు పడుతున్న భక్త జనం:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన వస్తుంది. ఈ నేపథ్యంలో ఏ రోజు అయినా రాహుకేతుదోష నివారణ పూజలు ఐదువేలు తగ్గటం లేదు.మొదటిలో ఆన్‌లైన్‌కు సంబంధించి భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాను రాను అలవాటు అవుతున్నారు. ఇక్కడకు వస్తే కష్టాలు,సమస్యలు మామూలే అన్నట్లు భక్తులు అలవాటు పడుతున్నారు. దాంతో వచ్చిన భక్తులు ఏదో పూజలు జరుపుకోవాలి.దోషాలు తొలగించుకోవాలనే భావంతో సర్దుకుంటున్నారు. సోమవారం ఉదయం ఆలయంలో ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది. గతంలో మంగళవారం రద్దీ ఉండేది కాదు.కానీ ఇటీవల కాలంలో మంగళవారం రాహుకాల సమయంలో భక్తులతో కిట కిట లాడుతుంది. ఇక ప్రత్యేక దర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన భక్తుల సంఖ్య 6వేలు దాటింది.ప్రసాదాలు సుమారు 28వేలు అమ్ముడు పోయాయి. సాయంత్రం అందిన సమాచారం మేరకు రూ.70లక్షలు ఆదాయం వచ్చింది.

కలిసికట్టుగా

# స్థానిక ఎన్నికలకు సిద్ధం

### - అందరి సహకారంతోనే చిత్తూరు సమగ్రాభివృద్ధి
### - రెండేళ్ళ కూటమి విజయోత్సవ సభలో ఎమ్మెల్యే గురజాల, ఎంపీ దగ్గుమళ్ళ, జిల్లా అధ్యక్షుడు



కూటమి ప్రభుత్వ రెండేళ్ళ విజయోత్సవ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గురజాల

చిత్తూరు, జూన్ 15 ప్రభాతవార్త:
త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను కలిసికట్టుగా ఎదుర్కొని స్థానిక సంస్థల్లో తెలుగుదేశం జెండా రెపరెపలాడేలా చేస్తామని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌రెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెక్కుడుకుప్పం షణ్ముగంరెడ్డిలు పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ళ పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభ నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెక్కుడుకుప్పం షణ్ముగంరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ మాట్లాడుతూ రెండేళ్ళ కూటమి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం, సిఎం నారా చంద్రబాబునాయుడు విజన్ ఫలితంగా రాష్ట్రం అభివృద్ధి దిశగా వెళ్తున్నదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంతో విసిగిన ప్రజలు నారా చంద్రబాబు నాయుడుపై నమ్మకంతో 94 శాతం మెజార్టీతో అధికారం కట్టబెట్టారని, ప్రజలు పెట్టుకున్నం నమ్మకంను సిఎం వమ్ము చేయకుండా అర్హత వున్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నారన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు జమ చేస్తున్నామని, మహిళలకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. చిత్తూరులో గతంలో ఎన్నడు లేని విధంగా అబివృద్ధి పనులు జరుగుతున్నాయని, రోడ్ల అభివృద్ధిలో ప్రజల సహకారం మరువలేనిదన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెక్కుడుకుప్పం షణ్ముగంరెడ్డి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను కలిసికట్టుగా ఎదుర్కొని పార్టీని క్షేత్ర స్థాయిలో మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గతంలో అధికారంలో వున్న వైకాపా నాయకులు దోచుకోవడమే అలవాటుగా మారి ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తున్నప్పటికీ తెలుగుదేశం పార్టీ నాయకులపై సామాజిక మాద్యమాల్లో అసత్యాలు ప్రచారం చేస్తోదని, ప్రజలకు ఎవరు ఏమిటనే విషయం తెలుసున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బిఎన్ రాజసింహులు, నియోజకవర్గ తెలుగుదేశం పరిశీలకులు పురిమిట్ల కుమారి, మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ త్యాగరాజన్, మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, కూటమి నాయకులు చంద్రప్రకాష్, వెంకిటీల సురేంద్రకుమార్, వెంకటేష్ యాదవ్, అట్లూరి శ్రీనివాసులు, అరని కవిత, కాజూరు బాలాజీ, వసంత్‌కుమార్, మాజీ మేయర్ అముద, మాజీ డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకన్న కరుణాకటాక్షాలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి
### -కేంద్రమంత్రి మురుగన్



తిరుమల, జూన్ 15ప్రభాతవార్తప్రతినిధి:
శ్రీవేంకటేశ్వరస్వామి కృపాకటాక్షాలతో ప్రజలందరికీ శుభాలు కలగాలని స్వామిని వేడుకున్నట్లు కేంద్ర సమాచారశాఖ సహాయమంత్రి ఎల్. మురుగన్ తెలిపారు. సోమవారం ఉదయం తిరుమలకు వచ్చిన ఆయన ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకు తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రితో బాటు బిజెపి నాయకులు భానుప్రకాశ్‌రెడ్డి, గుండాల గోపీనాథరెడ్డి, తమిళనాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నయనారు నాగేంద్రన్, తమిళనాడు ఇన్‌చార్జ్ అరవింద్ మేనన్, చెన్నై దక్షి ణ బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగరాజ్ ఉన్నారు. అనంతరం తిరుమలలో కేంద్రమంత్రి ఎల్. మురుగన్‌కు బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు గుండాల గోపీనాథ్ రెడ్డి ఆలయం వెలుపల మంత్రిని గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి, శ్రీవారి చిత్రపటం అందజేశారు.

## యూరియా యాప్‌ను రద్దు చేయాలి
### ఏపీ రైతు సంఘం



శ్రీకాళహస్తి జూన్ 15 ప్రభాతవార్త
అన్నదాతల నడ్డి విరుస్తున్న యూరియా యాప్(ఏపీఎయిమ్స్)ను తక్షణమే రద్దు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అంగేరి పుల్లయ్య డిమాండు చేశారు. యూరియా యాప్‌కు వ్యతిరేకంగా స్థానిక ఏడిఏ కార్యాలయం వద్ద సోమవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ పంటల సాగులో నత్రజని లోటును భర్తీ చేస్తున్న యూరియా సరఫరాలో కేంద్రం కోత పెట్టడం సిగ్గు చేటన్నారు. కార్పొరేట్లకు వేల కోట్లు రాయితీ ఇస్తున్న మోడీ రైతులకిచ్చే యూరియాపై ఆంక్షలు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే యాప్ ను రద్దు చేసి రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని సూచించారు. పెరిగిన కాంప్లెక్స్ ఎరువుల ధరలను తగ్గించాలనీ, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏడీఏ రమేష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. రైతు సంఘం నాయకులు గంధం మణి, పెనగడం గురవయ్య, గురునాథం, రాజా, కే.చంద్ర, కే. సుబ్రమణ్యం, విజయమ్మ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి స్మగ్లర్లు అరెస్టు

### - గంజాయి, రెండు కత్తులు స్వాధీనం

సత్యవేడు, జూన్ 15 ప్రభాతవార్త:
గంజాయి మాధక ద్రవ్యాలపై ప్రత్యేక దృష్టిసారించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల డీఎస్పీ సూచనతో సీఐ మురళీనాయుడు ఆధ్వర్యంలో సత్యవేడు పోలీసులు గంజాయి స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఒక పక్క అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మరోపక్క గంజాయి వినియోగం, విక్రయం, అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచి స్మగ్లర్లకు భరతం పడుతున్నారు. ఎస్ఐ సాయినాథచౌదరి వివరణ మేరకు పోలీసు బృందాలుగా జూన్ 14వతేదీ సిరుణంబుదూరు బస్టాప్ వెనుక రిజర్వు ఫారెస్టు ప్రాంతంలో అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడంతో వారి వద్ద రెండు కేజీల గంజాయి బయటపడింది. ఈ నేపథ్యంలో సత్యవేడు మండలం బాలకృష్ణాపురం హరిజనవాడకు చెందిన సూర్య(23), హరి(25) నిందితులను అరెస్టు చేయడంతో పాటు నిందితుడు సూర్య ఇంట్లో రెండు కత్తులను స్వాధీనం చేసుకుని సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో తమిళనాడు నుంచి అక్రమంగా గంజాయి తెప్పించుకుని చిన్న ప్యాకెట్లు చేసి వీరు విక్రయిస్తున్నట్లు చెప్పారు. బాలకృష్ణాపురం హరిజనవాడకు చెందిన సూర్య, హరి కుటుంబం బతుకు తెరువు కోసం చెన్నై వెళ్లారన్నారు. అయితే అక్కడ నిందితుడు సూర్య హత్యలు, దొంగతనాలు, రాబరీ సంబంధించి తమిళనాడులో 28



కేసులు నమోదు కావడంతో జైలు కూడా వెళ్లి వచ్చారన్నారు. ఇదే తరహాలో మరో నిందితుడు హరి కూడా హత్య, దొంగతనం, రాబరికి సంబంధించి తమిళనాడులో 17 కేసులు నమోదై జైలుకు వెళ్లారన్నారు. పైగా వీరిద్దరిని తమిళనాడులో నగర బహిష్కరణ కూడా చేశారన్నారు. ఇటీవల వీరిద్దరూ సిరుణంబుదూరు గ్రామస్తులు కొందరితో కలసి శ్రీసిటీపోలీస్‌స్టేషన్ పరిధిలో మొబైల్ ఫోన్ దొంగతనం కేసులో జైలుకు వెళ్ళడం జరిగిందన్నారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయం సంబంధించి మరో నిందితుడు తరుణ్ పరారీలో ఉండగా కొంతమందిని గుర్తించాల్సి ఉందన్నారు. ఏదీ ఏమైనా గంజాయి వినియోగం విక్రయాలపై పూర్తి స్థాయిలో నిఘా ఉంచామన్నారు. అదనపు ఎస్ఐ లావణ్య, పోలీసులు మారకొండయ్య,చెల్లయ్య,ఈశ్వరయ్య, ప్రతాప్‌లు పాల్గొన్నారు.

# సమస్యలకు సత్వర పరిష్కారం

### - అధికారులకు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశం



చిత్తూరు, జూన్ 15 ప్రభాతవార్త: ప్రజల నుండి అర్జీల రూపంలో అందిన సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో సోమవారం కలెక్టర్ సుమితకుమార్ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. కలెక్టర్ సుమిత్‌కుమార్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు తదితరులు హాజరై ప్రజల నుండి సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించారు. రెవెన్యూ సంబంధిత అంశాలపై ఎక్కువ ఫిర్యాదులు వస్తుండటంతో ఈ సమస్యలను క్షేత్ర స్థాయిలో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సంబంధిత రెవెన్యూ అధికారులు పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# అర్జీదారుల సమస్యలకు పరిష్కారం చూపాలి

### జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు



తిరుపతి కలెక్టరేట్ జూన్ 15 ప్రభాతవార్త :ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కు వచ్చిన అర్జీదారులకు సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిరక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం

# ప్రతిరోజు యోగాతో ఆరోగ్య జీవితం

### పులిగుండు ఆవరణలో కలెక్టర్, ప్రభుత్వ విప్ థామస్‌ల ఆధ్వర్యంలో యోగా



పెనుమూరు, జూన్ 15 ప్రభాతవార్త:
ప్రతి రోజు యోగా సాధన చేస్తే ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యమవుతుందని కలెక్టర్ సుమిత్‌కుమార్, ప్రభుత్వ విప్ జిడినెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్‌లు పేర్కొన్నారు. మండలంలోని పులిగుండు వద్ద వున్న పులిగుండేశ్వరస్వామి ఆలయ ఆవరణలో సోమవారం జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్‌కుమార్, ప్రభుత్వ విప్, జిడినెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్, జిల్లా అధికారులు హాజరై యోగా కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు జి.శ్రీనివాసులునాయుడు ఆధ్వర్యంలో వజ్రాసనం, భద్రాసనం, దండాసనం, భుజంగాసనం, శలభాసనం, శవాసనం, సీతలి ప్రాణామాయం, సేతు బంధాసనం తదితర యోగా అసనాలను అభ్యసింపజేస్తూ వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ యోగాను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా జీవితాంతం ఆచరించే ఆరోగ్యకరమైన జీవన విధానంగా ప్రతి ఒక్కరు స్వీకరించాలన్నారు. యోగా వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరించాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలకు 5 వేల మంది ట్రైనర్లను కేటాయించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 5 లక్షల మందికి పైగా ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. ప్రభుత్వ విప్, జిడినెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్ మాట్లాడుతూ ప్రజలందరిలో యోగా పట్ల అవగాహన పెంచి ఆరోగ్యవంతులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. డిఆర్ఓ మోహన్‌కుమార్, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, జిల్లా క్రీడాధికారి బి.ఉదయ్‌భాస్కర్, ఆయూష్ నోడల్ ఆఫీసర్ గోవందప్ప, టూరిజం ఆఫీసర్ ఎం నరేంద్రకుమార్, టూరిజం మేనేజర్ గౌరీ, సిపిఓ శ్రీనివాసులు, పెనుమూరు తహసిల్దారు లోకేశ్వరీ, ఎంపిడిఓ నీలకంఠేశ్వరరెడ్డి, ఎంఇఓలు, ఉపాధ్యాయులు, యోగా మాస్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, జిల్లా అధికారులు, ఆశా వర్కర్లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాల పిల్లలను ప్రోత్సహించాలి : జెసి గోవిందరావు

### భవిత కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి: రూ.45 లక్షల విలువైన ఉపకరణాల పంపిణీ



తిరుపతి విద్య, జూన్ 15 ప్రభాతవార్త
ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు అవసరమైన సహాయక ఉపకరణాలను అందించడం ద్వారా వారి సామర్థ్యాలను పెంపొందించి సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకునేలా చేయడం ప్రభుత్వ లక్ష్యమని తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు తెలిపారు.తిరుపతి బైరాగిపట్టెడ ఎంజీఎం మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో సోమవారం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు గల పిల్లల పట్ల జాలి చూపడం కంటే వారిలోని ప్రతిభ, సామర్థ్యాలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా ఉన్నత స్థాయికి చేరుకునేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.మూడు నుంచి 18 సంవత్సరాల లోపు ప్రత్యేక అవసరాలు గల పిల్లలందరూ భవిత కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 202526 విద్యా సంవత్సరంలో 2,056 మంది ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు సమగ్ర శిక్ష ద్వారా వివిధ రకాల భత్యాలు అందించినట్లు తెలిపారు.జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎన్ కుమార్ మాట్లాడుతూ, అలింకో సంస్థ సహ కారంతో రూ.45 లక్షల విలువైన వివిధ రకాల ఉపకరణాలను 499 మంది విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ఈ పరికరాలను సద్వినియోగం చేసుకుని తమ అభ్యాసన సామర్థ్యాలను మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు.సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డి నేటర్ భరత్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఏటా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల సంక్షేమం కోసం లక్షలాది రూపాయలు వెచ్చిస్తూ ఉచిత ఉపకరణాలను అందిస్తోందన్నారు. సుమారు రూ.65 లక్షల వ్యయం తో వివిధరకాల భత్యాలను అందిస్తున్నట్లు తెలిపారు. హియరింగ్ ఎయిడ్స్, వీల్‌ఛైర్లు, రోలేటర్లు, క్రచ్ ఎల్బోలు, ట్రై వీలర్ సైకిళ్లు, బ్రెయిల్ కిట్లు, టీఎల్ ఎమ్ కిట్లు తదితర ఉపకరణాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యాశాఖ, సమగ్రశిక్ష

# ప్రభుత్వభూమిని ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయొద్దు

## - వైకాపా నేతలు



శాంతిపురం, జూన్ 15 ప్రభాతవార్త

మండల కేంద్రమైన శాంతిపురంలో ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయరాదని వైకాపా నేతలు డిమాండ్ చేశారు. సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో ప్రభుత్వ స్థలాన్ని కాపాడేందుకు ప్రస్తుత అధికార పార్టీ కూడా ప్రయత్నం చేసిందన్నారు. అనంతరం తమ పార్టీ అధికారంలో వచ్చాక ఆ భూమి ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పోనీయకుండా చూశామన్నారు. ఆ భూమిని ప్రజావసరాల నిమిత్తం వినియోగించాలన్నారు. సర్వేనెం 63 వన్‌బిని పరిశీలిస్తే భూమిసత్రం పొరంబోకుగా అడంగల్‌లో ఉందన్నారు. దీన్ని గతంలో ఎల్ఎస్ఎ అధికారి గ్రామకంఠం భూమిగా మార్పు చేశారన్నారు. ఈభూమిలో 1950కి ముందునుంచే పాఠశాల ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయన్నారు. 1977లో ఈ భూమిలో 0.50సెంట్లను అప్పటి కలెక్టర్ వ్యవసాయ శాఖకు కేటాయించారన్నారు. 1961లో తాము ఈభూములు కొన్నట్లు కొందరు వివాదం రేపారని ఆరోపించారు. దీనిపై కోర్టులో కేసులు ఉన్నాయన్నారు. కడ పి.డి. వికాస్ మర్మత్ గతేడాది ఈ భూమిని పరిశీలించగా పిటీషనర్లు తమ భూమిగా పేర్కొన్నారన్నారు. వారి వాదన విన్న అనంతరం కడ పి.డి.ఆ భూమి ప్రభుత్వ భూమిగా పేర్కొన్నారన్నారు. ప్రస్తుతం కొందరు అధికారులు ఒత్తిళ్లకు లొంగి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ అ ంశంపై జిల్లా కలెక్టర్, కడ పి.డి., ఆర్డీఓలకు వినతిపత్రాలు పంపుతామన్నారు. కొందరు దేశం నేతలు తమపై అసత్య ప్రచారాలు చేయడం తగదన్నారు. మండల కన్వీనర్ దండపాణి, జిల్లా ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి భూకబ్జా చేశారనడం తగదన్నారు. అలాగే మఠం వద్ద ఉన్న భూములు పరిరక్షించాలన్నారు. సమావేశంలో మండల కన్వీనర్ దండపాణి, జిల్లా వైకాపా ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి, నేతలు ఎవి జయరాం, విజయ్‌కుమార్, కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ సోమరాంరెడ్డి, రమేష్, ప్రభాకర్‌రెడ్డి, మురుగేష్

## విద్యాభివృద్ధికి నారా లోకేష్ ప్రత్యేక చొరవ

రామకుప్పం, జూన్ 15 ప్రభాతవార్త



రాష్ట్రంలో విద్యాభివృద్ధికి మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకుని అమలు చేశారని రాష్ట్ర గ్రంథాలయ డైరెక్టర్ మునస్వామి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని బల్ల జడ్పీ హైస్కూల్లో విద్యార్థిని, విద్యార్థులకు విద్యా సామాగ్రి ఇట్లను అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన డిజిటల్ విద్యా బోధన, మధ్యాహ్న భోజన పథకం, తల్లికి వందనం, పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తల్లితండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమంతు, హెచ్ఎం రామచంద్రన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల కృషితో పాఠశాలకు స్టేజ్ నిర్మాణం

వి.కోట, జూన్ 15 ప్రభాతవార్త

జవునిపల్లి ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న బడికి తమ వంతు సాయంగా రూ.2 లక్షల వ్యయంతో స్టేజ్ నిర్మించారు.2005 నుంచి 2009 వ సంవత్సరం వరకు పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు చొరవ తీసుకుని పాఠశాల ఆవరణలో ఈ స్టేజ్‌ను ఏర్పాటు చేశారు.ప్రస్తుత హెడ్ మాస్టర్ రవికుమార్ పదవీ విరమణ సందర్భంగా ఆయన పేరుతో స్టేజ్‌ను ఆవిష్కరించడం సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు తెలిపారు. చదువుకున్న బడి రుణం తీర్చుకున్న పూర్వ విద్యార్థులను అందరూ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సత్కరించిన తెదేపా నాయకులు



చిత్తూరురూరల్, జూన్ 15 ప్రభాతవార్త:

రాష్ట్రవ్యాప్తంగా టాప్ టెన్ ర్యాంకింగ్‌లో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్‌కు చోటుదక్కడంతో సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు ఆయనకు గజమాల వేసి దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షులు చంద్రప్రకాష్, జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ కార్యదర్శి జయచంద్రనాయుడు, తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, శశికర్‌బాబు,శ్యామ్,మేషక్ తదితరులు వున్నారు.

## నేడు పలమనేరు నియోజకవర్గ విజయోత్సవ సభ

### రెండేళ్ల పాలన.. సంక్షేమం అభివృద్ధి పేరిట ఘనంగా నిర్వహణకు ఏర్పాట్లు



పలమనేరు రూరల్, జూన్ 15 ప్రభాతవార్త :

కూటమి ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పలమనేరు నియోజకవర్గంలో విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తవుతున్నాయి. పలమనేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద రెండేళ్ల పాలన సంక్షేమం అభివృద్ధి పేరిట నిర్వహించనున్న విజయోత్సవ సభకు పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి నాయకత్వం వహించనున్నారు. ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లు సోమవారం నుంచే ప్రారంభమయ్యాయి. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే స్థానిక నేతలకు సూచించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి వేలాది మంది ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అధికారులకు, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రెండేళ్ల కూటమి పాలనలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడమే విజయోత్సవ సభ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు, ప్రజా సంక్షేమానికి చేపట్టిన చర్యలు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలను సభలో ప్రజలకు వివరించనున్నట్లు చెప్పారు.అదేవిధంగా పలమనేరు నియోజకవర్గంలో గత రెండేళ్ల కాలంలో చేపట్టిన రోడ్లు, తాగునీటి పథకాలు, విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి తదితర రంగాల్లో జరిగిన పురోగతిని కూడా ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తోందని, ఈ విజయోత్సవ సభ అందుకు నిదర్శనంగా నిలుస్తుందని ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి అన్నారు.

## మద్యానికి డబ్బులు ఇవ్వలేదని చెరువులో దూకేశాడు

తవణంపల్లి, జూన్ 15 ప్రభాతవార్త:



తాగేందుకు మద్యంకు డబ్బు ఇవ్వలేదన్న కోపంతో చెరువులో దూకి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని తెల్లగుండ్లపల్లి గ్రామంలో సోమవారం జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి స్థానిక ఎస్ఐ జి.రమేష్‌బాబు కథనం మేరకు వివరాలిలా వున్నాయి. తెల్లగుండ్లపల్లి ఆరుంధతివాడకు చెందిన రవి(52) అనే వ్యక్తి మద్యనానికి బానిస అయ్యాడు. ఈ నేపథ్యంలో సోమవారం మద్యం సేవించడానికి డబ్బులు ఇవ్వాలని తండ్రి మునస్వామిని అడిగాడు. అయితే అతను డబ్బు ఇవ్వకపోవడంతో కోపంతో గ్రామ సమీపంలోని చెరువులో దూకేశాడు. ఎంతకీ అతని ఆచూకీ లభించకపోవడంతో చిత్తూరు అగ్నిమాపక సిబ్బంది స్థానిక పోలీసుల సహాయంతో మృతదేహంను బయటికి తీశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

## నిత్య అన్నదాన పథకంకు రూ.2 లక్షలు విరాళం



కాణిపాకం, జూన్ 15 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో అమలు జరుగుతున్న శాశ్వత నిత్య అన్నదాన పథకానికి ఇద్దరు భక్తులు లక్ష రూపాయలు వంతుల రెండు లక్షల రూపాయలను సోమవారం విరాళంగా అందజేశారు. ఈ మేరకు ఐరాల మండలం వైఎస్ గేటుకు చెందిన గంగారపు హరిబాబునాయుడు తన సోదరుడు గంగారపు గోపి పేరిట 1,00,116 రూపాయలు, అదే మండలం పుత్రమద్ది గ్రామంకు చెందిన ప్రకాష్, తన్వి దంపతులు 1,01,116 రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ మొత్తంను దాతలు కుటుంబసభ్యులతో కలిసి ఆలయ ఎఇఓ రవీంద్రబాబు, సూపరిటెండెంట్ కోదండపాణిలకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామి వారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజీనాయుడు, దాత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నేత కుటుంబానికి 5 లక్షల చెక్కు అందజేత.

కుప్పం, జూన్ 15 ప్రభాతవార్త



కుప్పం పట్టణం సోమయ్య వీధికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు బాల కుమార్ ఇటీవల ప్రమాదంలో మృతి చెందారు. దీంతో తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ అధ్యక్షుడు నారా లోకేష్ బాల కుమార్ కుటుంబానికి ప్రమాద బీమా చెల్లింపుగా పార్టీ తరపున ఐదు లక్షల రూపాయల చెక్కును మంజూరు చేశారు. సోమవారం ఈ చెక్కును బాల కుమార్ కుటుంబీకులకు ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జిమ్ దాము, జాకీర్, సోమశేఖర్, మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, మాజీ ఏఎంసి చైర్మన్ సత్యేంద్ర శేఖర్ ,నాయకులు ఆర్ఆర్ రవి, నరసింహులు, నాను ,ముజీబ్, దేవా, ఉమేర్ ఖాన్, ఖాసీం, జాలు, మంజు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా స్వాధీనం

రామకుప్పం, జూన్ 15 ప్రభాతవార్త

నాటు సారా విక్రయిస్తున్నారని సమాచారంతో ఎస్సై వెంకట మోహన్, సిబ్బందితో కలిసి ఆదివారం సాయంత్రం మండలంలోని గడ్డూరు యానాది కాలనీలో దాడులు నిర్వహించి పది లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. గ్రామానికి చెందిన విశ్వనాథ్, సోమశేఖర్ లను అరెస్టు చేసి డిమాండ్ కు తరలించమన్నారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. గ్రామాల్లో నాటు సారా, గంజాయి, మహిళలపై వేధింపులు, అఘాయిత్యాలకు పాల్పడితే తమకు సమాచారం ఇవ్వాలన్నారు.

## మామిడి తోటలపై జంట ఏనుగుల దాడి

రామకుప్పం, జూన్ 15 ప్రభాతవార్త



మండలంలోని పిఎంకె తాండ గ్రామ శివారులలోని మామిడి తోటలపై జంట ఏనుగులు దాడి చేశాయి. ఆదివారం రాత్రి జంట ఏనుగులు మామిడి కొమ్మలు విరిచి కాయలను నేలరాల్చాయి. ఇప్పుడున్న మామిడి తోటల్లో అరా కొరా కాయలను రాల్చివేయడంతో రైతన్నలు తీవ్ర నష్టపోతున్నామన్నారు. గత పది రోజులుగా ఏనుగులు బెడద లేకపోవడంతో అటవీ గ్రామాల వాసులు ఊపిరి పీల్చుకున్నారు. ఆదివారం రాత్రి ఏనుగులు ప్రత్యక్షం కావడంతో భయాందోళనకు గురవుతున్నామన్నారు. అధికారులు చర్యలు తీసుకొని ఏనుగులు పంటల పైకి రాకుండా కట్టడి చేయాలన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## రాజకీయ ప్రయోజనాలకై వివాదాలు సృష్టించొద్దు

### - ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు

కుప్పం, జూన్ 15 ప్రభాతవార్త

ప్రశాంతతకు మారుపేరైన కుప్పంలో వైకాపా నేతలు రాజకీయ ప్రయోజనాలకై వివాదాలు సృష్టించరాదని ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు పేర్కొన్నారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, జిల్లా అధికార ప్రతినిధి సాంబశివం, కార్పోరేషన్ డైరెక్టర్ రుద్రప్ప, స్థానిక నేతలతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కులంపేరిట రాజకీయాలు చేస్తూ కుప్పం అభివృద్ధిని అడ్డుకునే యత్నాలు చేస్తే ప్రజలు సహించరన్నారు. అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం కుప్పం అభివృద్ధికి కట్టుబడిందన్నారు. వైకాపా నేతలు కులాల పేరిట విభజన సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలన్నారు. కుప్పం అభివృద్ధికై అన్ని వర్గాల ప్రజలు అన్నదమ్ముల్లా సహకరించాలన్నారు. అభివృద్ధి పనులపై ప్రజల్లో అపోహలు కలిగించి కులాల మధ్య విబేధాలు రెచ్చగొట్టడం తగదన్నారు. కుప్పంలో జరిగిన అభివృద్ధిపై తాము చర్చకు సిద్ధమన్నారు. ఈ అంశంపై చర్చకు ఆదివారం కుప్పం బస్టాండుకు చేరుకుంటామన్నారు. రాజకీయ ప్రయోజనాలకై కుల విబేధాలను వైకాపా నేతలు రెచ్చగొట్టడం మానుకోవాలన్నారు. కార్యక్రమంలో కనీసవేతనాల మండలి సభ్యుడు శరవణ, నేతలు గోవిందరాజులు, ఎవి రవి, తిరుపతి, మణి, జయప్ప, కడ సభ్యుడు వెంకటేష్, మురళి, గుల్లేపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## మొదలైన సర్ కార్యక్రమం



కుప్పం, జూన్ 15 ప్రభాతవార్త

కుప్పం నియోజకవర్గంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) కార్యక్రమం మొదలైంది. నియోజకవర్గంలో ఉన్న బిఎల్ఒలు ఇంటింటికీ తిరిగే సర్ దరఖాస్తు ఫారాలను అందజేస్తున్నారు. జూలై 14వతేది లోగా ప్రజలు తమకు అందిన దరఖాస్తుఫారాలు భర్తీ చేసి బిఎల్ఒలకు అందజేయాలి ్స ఉంటుంది. ఈ కార్యక్రమంను ఆయా ప్రాంతాల్లో ఉన్న పార్టీ నాయకులు సైతం దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ప్రజలకు ఉన్న సందేహాలను నివృత్తి చేస్తున్నారు.

## ఎమ్మెల్సీభరత్ సహా 35మందిపై కేసు నమోదు

కుప్పం, జూన్ 15 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ, కుప్పం వైకాపా ఇన్‌చార్జ్ భరత్‌తో సహా 35మందిపై కుప్పం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. కుప్పంలో 30పోలీస్ యాక్ట్ అమలులో ఉండగా ఈనెల 12వతేది వెన్నుపోటుకు రెండేళ్ల పేరిట వైకాపా నేతలు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి అనుమతులు లేకపోవడంతో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు గుమికూడడం, ప్రజలకు అంతరాయం కలిగించడం,శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించడంతో పాటు పోలీసులను పక్కకు తోసేసినట్లు హెడ్ కానిస్టేబుల్ చక్రపాణి ఫిర్యాదు మేరకు అర్బన్ ఎస్సై బాబు 223,126(2), 132రెడ్‌విత్ 3(5)బిఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఎమ్మెల్సీ భరత్‌తో పాటు మండల కన్వీనర్లు హెచ్ఎం మురుగేష్, దండపాణి, బాబురెడ్డి, మున్సిపల్ వైకాపా అధ్యక్షుడు హఫీజ్, జిల్లా వైకాపా ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి తదితరులు 35మందిపై కేసు నమోదైంది.

## విద్యాభివృద్ధికి మంత్రి లోకేష్ చొరవ

### - ఐటిడిపి అధ్యక్షుడు గుణశేఖర్



కుప్పం, జూన్ 15 ప్రభాతవార్త

రాష్ట్రంలో విద్యాభివృద్ధికి మంత్రి నారా లోకేష్ చొరవ చూపుతున్నారని ఐటిడిపి మండల అధ్యక్షుడు గుణశేఖర్, కొటాలూరు పంచాయతీ అధ్యక్షుడు పొన్నువేలు పేర్కొన్నారు. సోమవారం గుండ్లమడుగు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, కిట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాల దిశగా అడుగులు వేయాలన్నారు. ఉపాధ్యాయులు కూడా నాణ్యమైన విద్యను బోధించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం జాన్సన్, ఉపాధ్యాయులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## శరవేగంగా భూగర్భ డ్రైనేజ్ నిర్మాణ పనులు



గుడుపల్లె, జూన్ 15 ప్రభాతవార్త

మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో భూగర్భ డ్రైనేజ్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఏళ్ల తరబడి ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైన్ల నిర్మాణం, మురుగునీటి సమస్యకు భూగర్భ డ్రైన్లతో శాశ్వత పరిష్కారం లభిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయడంతో మండలంలోని పలు గ్రామాల్లో భూగర్భ డ్రైనేజీలు నిర్మిస్తున్నారు. పంచాయతీ కేంద్రమైన శెట్టిపల్లిలో భూగర్భడ్రైనేజ్ పనులతో పాటు ప్రజలకు అవసరమైన రోడ్లు, మౌలిక వసతులు కల్పిస్తున్నారు.

## పీఎన్‌జీ కనెక్షన్ల విస్తరణకు కార్యాచరణ



### - జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్

చిత్తూరు, జూన్ 15 ప్రభాతవార్త:

జిల్లాలో పీఎన్‌జీ(పైప్డ్ నేచరల్ గ్యాస్) కనెక్షన్ల విస్తరణకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో సోమవారం జెసి ఆదర్శ్ రాజేంద్రన్ జిల్లాలో వాణిజ్య, గృహ అవసరాల కోసం పీఎన్‌జీ కనెక్షన్ల విస్తరణకు సంబంధించి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జెసి మాట్లాడుతూ పీఎన్‌జీ కనెక్షన్ల విస్తరణకు అనుకూలమైన ప్రాంతాలు, అందుబాటులో వున్న సదుపాయాలు, మౌళిక వసతుల వివరాలతో కూడిన కార్యాచరణ ప్రణాళికను మూడు రోజుల్లో సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సిటీ గ్యాస్ సంస్థ సమర్పించే నివేదిక ఆధారంగా సంబంధిత మున్సిపల్ ప్రాంతాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి హోటళ్ళు, వాణిజ్య సంస్థలు, గృహ వినియోగదారులను పీఎన్‌జీ గ్యాస్ కనెక్షన్ల వైపు ఆకర్షించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పీఎన్‌జీ వినియోగంను ప్రోత్సహించడానికి సమన్వయంతో చర్యలు చేపట్టాలని, దీనిపై తదుపరి దశలో మరో సమావేశం నిర్వహిస్తున్నట్లు జెసి పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఎ పిడి శ్రీదేవి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గుణశేఖర్‌రెడ్డి, మెప్మా ప్రతినిధులు, మున్సిపల్ కమీషనర్లు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, సిటీ గ్యాస్ సంస్థ ప్రతినిధులు, సేల్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు

## - కడ పి.డి. వికాస్ మర్మత్
## - పిజిఆర్ఎస్‌లో 56



కుప్పం, జూన్ 15 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు జాప్యం చేయరాదని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. సోమవారం స్థానిక మండల కార్యాలయంలో ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ప్రజలు 56 వినతిపత్రాలను అందించారు. వీటిని స్వీకరించిన కడ పి.డి. పరిష్కారం నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అప్పగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలనుంచి అందుతున్న ప్రతి వినతిని ప్రాధాన్యతగా తీసుకుని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. అలాగే ప్రజలు సమస్యల పరిష్కారంకై కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా చూడాలని ఆదేశించారు. అధికారులు ప్రజలతోమంచిగా మెలగాలన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగేలా అధికారుల పనితీరు ఉండాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ఉండరాదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రయోజనాలు అందేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో కడ ఎపిడి శ్రీనివాసులు రాజు, డిఇలు గురవారెడ్డి, పురుషోత్తం, ఎంపిడిఒ రాజేంద్రప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ జన్మదిన వేడుకలు



తిరుపతి విద్య, జూన్ 15 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తిరుపతి కోర్టు మాజీ ప్రభుత్వ న్యాయవాది సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ నారాయణ గౌడ్ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని కొనియాడారు. అలాగే శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా అందుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.బీసీ సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు అక్కినపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ, నారాయణ గౌడ్ వంటి ఉత్సాహవంతుడు నిరంతరం పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడం శుభపరిణామమని అన్నారు.డాక్టర్ పుచ్చలపల్లి నాగరాజు మాట్లాడుతూ, నారాయణ గౌడ్ విశ్వవిద్యాలయంలో అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించడంతో పాటు, శ్రీవారి ఆలయ నిర్మాణ కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించడం మరిచిపోలేని విషయమని అన్నారు. విశ్వవిద్యాలయంతో ఆయనకున్న అనుబంధం ప్రత్యేకతను సంతరించుకుందని పేర్కొన్నారు.ఎంఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ, నారాయణ గౌడ్ సామాజిక ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య యాదవ్, చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ లోకేష్ రెడ్డి, నాగవర్ధన్, మణికంఠ, ప్రభాకర్ రెడ్డి, రాజశేఖర్, బుజ్జమ్మ, యర్లపల్లి గోపి గౌడ్, భరత్, న్యాయవాది సుదర్శన్, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## సేన ప్రస్థానం సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరణి



తిరుపతి విద్య, జూన్ 15 ప్రభాతవార్త

ఢిల్లీలో జరుగుతున్న రెండు రోజుల జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సోమవారం పాల్గొన్నారు. పార్టీ ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సేన ప్రస్థానం – జాతీయ సమగ్రత కోసం అనే పేరుతో నిర్వహిస్తున్న ఈ సమావేశం జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అధ్యక్షతన జరుగుతోంది.ఈ సందర్భంగా జనసేన పార్టీ కేవలం అధికారం కోసం కాకుండా దేశ సమగ్రత, జాతీయ సమైక్యత లక్ష్యంగా ఏర్పాటైందని పవన్ కళ్యాణ్ పునరుద్ఘాటించినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ప్రాంతీయ ఆకాంక్షలను గౌరవిస్తూనే జాతీయ సమగ్రతకు పార్టీ కట్టుబడి పనిచేయాలని సమావేశంలో తీర్మానించినట్లు ఆయన వెల్లడించారు.మంగళవారం కూడా ఈ సమావేశం కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్, ఆరణి మదన్ తదితరులు పాల్గొన్నారు.

## యూజీ, పీజీ, పీహెచ్‌డీ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి విద్య, జూన్ 15 ప్రభాతవార్త




జాతీయ సంస్కృత వర్సిటీలో 202627 విద్యా సంవత్సరానికి సంబంధించి పలు కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకునే గడువును ఈనెల 25వ తేదీ వరకు పొడిగించినట్లు వర్సిటీ అధికారులు ఒక ప్రకటనలో తెలి పారు.ఇప్పటికే సోమవారంతో ముగియాల్సిన దరఖాస్తుల గడువును విద్యార్థుల అభ్యర్థన మేరకు పొడిగించినట్లు వెల్లడించారు. పలు కోర్సులతో పాటు యూజీ 3, 4 సంవత్సరాల కోర్సులు, 17 విభాగాల్లో పీజీ (ఆచార్య) 1, 2 సంవత్సరాల కోర్సులు, పీహెచ్‌డీ (విద్యావారధి) కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.అలాగే ప్రొఫెషనల్ కోర్సులైన ఐటీఈపీ (బీఏబీఈడీ), బీఈడీ, ఎంఎడ్ (శిక్షా ఆచార్య) కోర్సుల ప్రవేశాలకు కూడా దరఖాస్తులు స్వీకరిస్తు న్నట్లు పేర్కొన్నారు.ఆసక్తి కలిగిన అభ్యర్థుల కోసం వర్సిటీలో పలు విభాగాల్లో సర్టిఫికేట్, డిప్లొమా, పీజీ డిప్లొమా కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు.మరిన్ని వివరాల కోసం 7382595500, 7382585500 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## కురుబలను గుర్తించిన ప్రధాని మోది

– కురుబ భవన్ కోసం స్థలం కేటాయించాలి

– సౌత్ ఇండియా కురబ, కురువ, కురుమ, దంగర్ సంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు



తిరుపతి హెల్త్, జూన్ 15, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రివర్యులు అమిత్ షా, కేంద్ర బిజెపి అధ్యక్షులు నితిన్ నబీన్‌ల కురుబ సమాజక వర్గాన్ని గుర్తించి, కేంద్ర స్థాయి పదవులు కట్టబెట్టినందుకు సౌత్ ఇండియా కురుబ, కురువ, కురుమ, కురుబన్ మరియు దంగల్ సంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియజేశారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జబ్బల శ్రీనివాసులు మాట్లాడుతూ మా కులానికి గౌరవం కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు. గత ఆరు సంవత్సరాలుగా కురుబకులానికి చెందిన బండారు దత్తాత్రేయను గవర్నర్‌గా కొనసాగించారని, కర్ణాటక నుంచి కురుబ కులానికి చెందిన సిహెచ్ విజయ్ శంకర్‌ను మేఘాలయ గవర్నర్ పదవి ఇచ్చి గౌరవించారన్నారు. ఈ సంవత్సరం ఫిబ్రవరిలో మహారాష్ట్ర నుండి రాజ్యసభ సభ్యులుగా రామరావు వాట్ వద్యూటెను ఎంపిక చేయడం, అదే విధంగా కర్ణాటక నుంచి రాజ్యసభకు ప్రొఫెసర్ నాగరాజుని ఎంపిక చేయడం శుభపరిణామం అన్నారు. 2024 గుజరాత్ నుండి బాబు పై దేశాయిని రాజ్యసభకు పంపడం,2014 నుంచి ఎస్పీ సింగ్ బగేల్‌కి కేంద్రమంత్రిగా అవకాశం కల్పించడం, కంటి వైద్యులు డాక్టర్ వికాస్ మహాత్మాని గతంలో రాజ్యసభకు పంపడం చాలా సంతోషమన్నారు. ప్రస్తుతం బిజెపి పార్టీ ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా గుజరాత్‌కు చెందిన సాగర్ రాయిక వున్నారని, భవిష్యత్తులో కేంద్రంలో పదవులు ఇచ్చినట్టే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా అవకాశాలు కల్పించాలని కోరారు. కురుబ కుల అభివృద్ధి కోసం తిరుపతి చుట్టు పక్కల చంద్రగిరి, కాళహస్తి, ప్రాంతాలలో తెలంగాణ తరహాలో కురుబ కులానికి ఐదు ఎకరాల భూమి, ఐదు కోట్ల నిధులు, కనక భవనం, కనక కళ్యాణ మండపం, కనక హాస్టల్ నిర్మాణం కొరకు కేటాయించాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్‌ని, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్‌ని మీడియా ముఖంగా కోరుతున్నట్లు చెప్పారు. త్వరలోనే వివిధ రాష్ట్రాల నుంచి మా నాయకులు కలుపుకొని ముఖ్యమంత్రిని కలుస్తామని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.రెడ్డి కుమార్, మదనపల్లి అధ్యక్షులు గుడి రామాంజులు పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థుల వితరణ




తిరుమల,జూన్ 15ప్రభాతవార్తప్రతినిధి: తాము చదువుకున్న పాఠశాలకు ఏదో ఒక విరాళం ఇవ్వాలని తిరుమల ఎస్వీ హై స్కూల్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు తమ వంతుగా వితరణ చేశారు. పూర్వ విద్యార్థులు 19 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా 2006-07 బ్యాచ్ విద్యార్థులు తమ పాఠశాలకు నూతన మైక్ సెట్ ను సోమవారం విరాళంగా అందజేశారు. అందరూ కలసి చదువుక్ను పాఠశాలను వేదికగాచేసుకుని ఇటీవల ఆత్మీయ సమావేశం జరుపుకున్నారు. ఈ సందర్భంగా తిరుమల ఎస్వీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు కిషన్ పూర్వ విద్యార్థుల సేవ దృక్పథాన్ని అభినందించి, ఇలాంటి సేవలు భవిష్యత్ తరానికి ఓ ముందు అడుగులా వుంటుందని కొనియాడారు.

## నారాయణవనంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

ముందుగా గ్రీవెన్స్‌లో వినతుల స్వీకరణకీళగరం లే ఔట్ పరిశీలన

ఆస్పత్రిలో రోగులకు ఉచితంగా బెడ్‌షీట్లు, దిండులు పంపిణీ

నారాయణవనం, జూన్ 15 ప్రభాతవార్త :









సత్యవేడు టిడిపి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, చిత్తూరు ఉమ్మడి జిల్లాల జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్, స్థానిక జడ్పీటీసీ కోనేటి సుమన్‌కుమార్‌లు సోమవారం సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం 10గంటలకు ఎంపిడిఓ అరుణ అధ్యక్షతన జరిగిన ప్రజా సమస్యల పరిస్కార వేదిక (గ్రీవెన్స్ డే)లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల నలుమూలల నుంచి వచ్చి వారి సమస్యలను వినతి రూపంలో అందించారు. ఈ సమస్యకు పరిస్కారం చూపాలని సంబందిత అధికారులకు సూచనలు ఇచ్చారు. అనంతరం భీమునిచెరువు పాఠశాలలో అసంపూర్తిగా ఆగిపోయిన భవన నిర్మాణానికి 16లక్షల వరకు ఖర్చు అవుతుందని నిధుల మంజూరు కోరుతూ జడ్పీ సిఇఓ రవినాయుడుకి ఫోన్ తెలిపారు. అలాగే జడ్పీటీసీ కోనేటి సుమన్‌కుమార్ మాట్లాడుతూ ఎరికంబట్టు రోడ్డు మరమ్మతు పనులు చేయాలన్నారు. అలాగే తిరువట్యం, పాలమంగళం దక్షణపుకండ్రిగ కాజ్‌వే మరమ్మతు పనులకు నిధులు మంజూరు చేసి న్యాయం చేయాలన్నారు. అలాగే గ్రామాల్లో తాగునీరు, మురికికాలువలను శుభ్రం చేయించాలన్నారు. అనంతరం కీళగరం లే ఔట్‌ను అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రధానంగా రోడ్డు సమస్యలు, వీది లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రధానంగా కశింమిట్ట, కీళగరం లే ఔట్‌లో మిగిలి వున్న ఇంటి స్థలాలను అర్హులైన వారందరికి అందించాలని తహశీల్దారు బార్గవిని ఆదేశించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో జడ్పీటీసీ సుమన్ రోగుల కోసం ఉచితంగా అందించి బెడ్‌షీట్లు, దిండులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. ప్రతి ఏడాది ఉచితంగా అందిస్తానని సుమన్ డాక్టర్లు దర్శిత్‌రాజ్, రాగసుధకు తెలిపారు. అనంతరం భీమునిచెరువులో టిడిపి నాయకుడు, రేషన్ షాపు డీలర్ తోటి రమేష్‌బాబు మృతి చెందడంతో ఆయన మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పలువురు డిఈఈలు, ఎఇఇలు, ఎంఇఓలు, తహశీల్దారు భార్గవి, ఎంపిడిఓ అరుణ, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సేంద్రీయ ఎరువుల వినియోగంతో అధిక దిగుబడులు

వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ఎస్.వి.చలం



చంద్రగిరి, జూన్ 15 ప్రభాతవార్త:

వర్మీ కంపోస్టు, పశువుల ఎరువులను (సేంద్రీయ) వినియోగించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని ఎస్వీ వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ఎస్.వి.చలం అన్నారు. వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో సోమవారం ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూసార పరిరక్షణ, సుస్థిర వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడులు సాధించడంపై వివరించారు. రైతులు రసాయన ఎరువులు, పురుగుల మందుల వినియోగాన్ని తగ్గించుకోవాలన్నారు. పశువులకు పోషకాహారంతో కూడిన పచ్చిమేత, ఖనిజలవణ మిశ్రమం వినియోగించడం వలన పాల దిగుబడి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లావణ్య, టెక్నీషియన్ అసోసియేట్ ప్రిన్స్ జయసింహ, ఏఈఓలు అమీర్, ఈశ్వరి, ఈఎల్‌పి ఎంటోమాలజీ విద్యార్థులు,పాల్గొన్నారు.

## పారదర్శకరమైన ఓటరు జాబితా రూపొందించడమే ఎస్ఐఆర్ లక్ష్యం

తహశీల్దార్ మధుసూదన్ రావు

రామచంద్రాపురం, జూన్ 15 ప్రభాతవార్త:



పారదర్శకమైన ఓటరు రూపొందించడమే ఎస్ఐఆర్ లక్ష్యమని తహశీల్దార్ మధుసూదన్ రావు అన్నారు. సోమవారం ఎంపిడిఓ కార్యాలయంలో బిఎల్ఓలు, అన్ని పార్టీల బిఎల్ఏలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో భాగంగా బిఎల్ఓలు ప్రతి ఇంటికి వెళ్ళి ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలను అందజేస్తారన్నారు. ఓటరు పేరు, చిరునామా, పాత ఫోటో, ఎపిక్ నంబర్ ముంద్రించి వుంటాయని, మిగిలిన ఖాళీలలో వివరాలను ఓటరే స్వయంగా నమోదు చేయాల్సి వుంటుందన్నారు. నెల రోజుల వ్యవధిలో ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగి బిఎల్ఓలకు అందజేయాలన్నారు. మండలంలో 26,052 మంది ఓటర్లకు 40 మంది బిఎల్ఓలను నియమించామని అన్నారు. వారికి సహకరించి పారదర్శకమైన ఓటరు జాబితా తయారీకి సహకరించాలని కోరారు.

## ఎస్‌వీయూలో గడుపూటి సుదీప్‌కు డాక్టరేట్ ప్రదానం

తిరుపతి విద్య, జూన్ 15 ప్రభాతవార్త



ఎస్వీయూ ఇంజనీరింగ్ కళాశాలలోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ) విభాగ పరిశోధకుడు గడుపూటి సుదీప్‌కు విశ్వవిద్యాలయం డాక్టరేట్ (పీహెచ్‌డీ) ప్రదానం చేసింది.టాంజానియాలోని డోడోమా విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడిగా సేవలందిస్తున్న ఆచార్య గడుపూటి శంకరన్న కుమారుడైన గడుపూటి సుదీప్, ఈఈఈ విభాగాధిపతి డా. జె.ఎన్. చంద్రశేఖర్ పర్యవేక్షణలో టార్క్ కంట్రోల్ ఆఫ్ ఐపీఎంఎస్‌ఎం డ్రైవ్ యూజింగ్ ఏఐ-ఎంఎల్ టెక్నిక్స్ ఫర్ ఎలక్ట్రిక్ వెహికల్స్ అనే అంశంపై నిర్వహించిన పరిశోధనకు గాను డాక్టరేట్‌ను పొందారు.ఈ విషయాన్ని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డా. రాజమాణిక్యం ఒక ప్రకటనలో వెల్లడించారు. విద్యుత్ వాహనాల (ఎలక్ట్రిక్ వెహికల్స్) పనితీరు, సామర్థ్యం, నియంత్రణ వ్యవస్థల మెరుగుదలకు ఈ పరిశోధన ఫలితాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.డా. సుదీప్ పలు అంతర్జాతీయ స్థాయి ప్రతిష్ఠాత్మక స్కోపస్ జర్నల్స్‌లో పరిశోధన వ్యాసాలను ప్రచురించి విద్యా, పరిశోధనా రంగాల్లో తన ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా డా. సుదీప్‌కు విశ్వవిద్యాలయ అధ్యాపకులు, పరిశోధకులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేశారు.

## ఏపీఓఎస్ఎస్ 202627 ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలి . డీఈఓ

తిరుపతి విద్య, జూన్ 15 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ (ఏపీఓఎస్ఎస్) 202627 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎస్ఎస్‌సీ సమాన అర్హత కోర్సుల ప్రవేశాల షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు డీఈఓ కేవీఎన్ కుమార్ తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.డీఈఓ కేవీఎన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, జూన్ 12 నుంచి ప్రవేశ ప్రకటన అమల్లోకి వచ్చింది. జూలై 30 వరకు ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా దరఖాస్తులు సమర్పించవచ్చు. అనంతరం జూలై 31 నుంచి ఆగస్టు 15 వరకు రూ.200 ఆలస్య రుసుముతో దరఖాస్తులు స్వీకరిస్తారు.ప్రవేశాల దరఖాస్తు ప్రక్రియను కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత వ్యవస్థ ద్వారా మరింత పారదర్శకంగా, సులభతరంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు తమకు సమీపంలోని గుర్తింపు పొందిన అధ్యయన కేంద్రాల ద్వారా లేదా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాలకు చెందిన విద్యార్థులు, చదువు మధ్యలో నిలిపివేసిన వారు, ఉద్యోగంతో పాటు విద్యను కొనసాగించాలనుకునే అభ్యర్థులకు ఓపెన్ స్కూల్ విధానం ఉత్తమ అవకాశంగా నిలుస్తుందని డీఈఓ కేవీఎన్ కుమార్ అన్నారు.ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం విద్యార్థులు ఏపీఓఎస్ఎస్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని, లేదా సమీప అధ్యయన కేంద్రాలను సంప్రదించాలని ఆయన సూచించారు.

## స్వచ్ఛ తిరుపతిలో భాగస్వాములవ్వండి...

కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి...



తిరుపతి కార్పొరేషన్, జూన్ 15 ప్రభాతవార్త

స్వచ్ఛ తిరుపతి లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి పిలుపునిచ్చారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా నగరంలోని కొర్లగుంట, సంజయ్ గాంధీ కాలనీ, వివేకానంద కూడలి తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. నగరంలో పారిశుధ్య పనులను మరింత మెరుగ్గా చేపట్టాలని సూచించారు. కాలువల్లో, రోడ్ల పక్కన, కూడళ్ళలో చెత్త, పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రం చేయాలని తెలిపారు. నగరంలో స్వచ్ఛ సర్వేక్షన్ బృందం పర్యటిస్తోందని తెలిపారు. అధికారులు, సిబ్బంది ప్రజలతో సమన్వయం చేసుకుని స్వచ్ఛ సర్వేక్షన్ లో తిరుపతిని ఉన్నత స్థానంలో నిలిపేందుకు సహకరించాలని తెలిపారు. ప్రజలందరూ చెత్త ఎక్కడపడితే అక్కడ పడేయకుండా మీ ఇంటి వద్దకు వచ్చే మా సిబ్బందికి ఇచ్చి నగర పరిశుభ్రత కు సహకరించాలని పిలుపునిచ్చారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో డిప్యూటీ కమిషనర్అమరయ్య,డి.ఈ.ప్రసాద్,శానిటరీసూపర్‌వైజర్లుచెంచయ్య,సుమతి,పారిశుధ్యసిబ్బంది, ఉన్నారు.

## మానవతా సేవలతో పొంగూరు నారాయణ జన్మదినోత్సవం




తిరుపతి విద్య, జూన్ 15 ప్రభాతవార్త

### 150 మంది రక్తదానం.. 500 మందికి అన్నదానం

నారాయణ విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ పొంగూరు నారాయణ జన్మదినాన్ని పురస్కరించుకుని నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో రక్తదాన, అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. సమాజ సేవే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమాలు విద్యాసంస్థల సామాజిక బాధ్యతను ప్రతిబింబించాయి.నారాయణ విద్యాసంస్థల డీజీఎం కొండలరావు ఆధ్వర్యంలో, శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (ఎస్‌విమ్స్) సహకారంతో స్థానిక ఎంఆర్ పల్లి న్యూ బాలాజీ కాలనీలోని నారాయణ సీఓ స్కూల్ ప్రాంగణంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దాదాపు 150 మందికి పైగా బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా డీజీఎం కొండలరావు మాట్లాడుతూ, మానవ ప్రాణాలను కాపాడే అత్యంత విలువైన జీవాధారం రక్తమని, దానిని కృత్రిమంగా తయారు చేయడం సాధ్యం కాదని పేర్కొన్నారు. రక్తదానం అనేది ప్రాణదానంతో సమానమని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆయన స్వయంగా రక్తదానం చేసి సిబ్బందికి ఆదర్శంగా నిలిచారు.అనంతరం అభయ క్షేత్రంలో ఉన్న ప్రత్యేక ప్రతిభావంతులకు, అలాగే రుయా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద విధులు నిర్వహిస్తున్న రోగుల సహాయకులు, బంధువులు మరియు అవసరార్థులకు 500 మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా అవసరమైన వారికి సేవలందించడం పట్ల విద్యాసంస్థలు తమ నిబద్ధతను మరోసారి చాటుకున్నాయి.సామాజిక సేవ, మానవతా విలువలు, పరస్పర సహకార భావనను పెంపొందించే లక్ష్యంతో ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందించడం, సమాజం పట్ల బాధ్యతాయుత దృక్పథాన్ని అలవర్చడం నారాయణ విద్యాసంస్థల ప్రధాన లక్ష్యాల్లో ఒకటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కోర్ డీన్ శ్రీనివాసరావు, ఏజీఎంలు శ్రీనివాసులు, ఫణికుమార్, డీన్లు వేణుగోపాల్, చక్రవర్తి, సురేష్, ప్రిన్సిపాల్స్, ఏజీఎంలు, అధ్యాపకులు, బోధనా మరియు బోధనేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్త విధానంతో కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్‌లకు నాలుగు నెలల జీతాలు కట్

పాతపద్దతి కొనసాగించాలని ఏపీ గవర్నమెంట్ నర్సింగ్ యూనియన్ నేతలు, స్టాఫ్ నర్సులు కలెక్టరుకు వినతి

తిరుపతి కలెక్టరేట్, జూన్ 15 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కొత్త విధానంతో రాష్ట్రంలోని కాంట్రాక్ట్ నర్సింగ్ సిబ్బంది నాలుగు నెలల జీతాలు లేక తీవ్ర ఇక్కట్లకు గురి అయ్యారు. ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందజేసినా వారికి న్యాయం జరగకపోవడంతో తిరుపతి జిల్లా కలెక్టరేట్లో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వారి బాధలను స్వయంగా వచ్చి యూనియన్ నేతలు, స్టాఫ్ నర్సింగ్, సిబ్బంది చెప్పుకున్నారు. తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ వారి బాధలను సానుకూలంగా వినిన తర్వాత వెంటనే వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేశారు. ఏపీ రాష్ట్ర ప్రభుత్వ నర్సింగ్ రాష్ట్ర, జిల్లా అధ్యక్షురాలు ఎస్ రాధమ్మ, కాంట్రాక్ట్ రుయా, మెటర్నటీ స్టాఫ్ నర్సులు వారు తెలిపిన సమాచారం మేరకు.. ఏపీ రాష్ట్రవ్యాప్తంగా డీఎంఎఫ్ కంట్రోల్ లో రాష్ట్రంలోని కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులకు, నర్సింగ్ సిబ్బందికి జీతాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మొదట్లో పాత పద్ధతి ప్రకారం సి ఎఫ్ ఎం ఎస్ పోర్టల్ ద్వారా జీతాలు ప్రతినెల ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అయితే కొత్త ప్రభుత్వం కొత్త జీవోను విడుదల చేస్తూ నిధి పోర్టల్ ద్వారా కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సింగ్ సిబ్బంది ఇతర ఉద్యోగులకు జీతాలు ఇచ్చేందుకు ఆన్లైన్ చేసుకోవాలని కొత్త జీవోను విడుదల చేశారు.

# మత్తుపై పోలీసు ఉక్కుపాదం

**కుటుంబ వ్యవస్థ నిర్వీర్యం నుండి నిలబెట్టే యత్నం**
**మత్తు రహిత సమాజమే లక్ష్యంగా "పోలీసు ప్రయత్నం"**
**100 మందికి యూరిన్ టెస్టులు .. 9 మందికి పాజిటీవ్**

చంద్రగిరి, జూన్ 15 ప్రభాతవార్త:




తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు.. చంద్రగిరి డిఎస్పీ బేతపూడి ప్రసాద్ పర్యవేక్షణలో సిఐ సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐలు రవిప్రకాష్ రెడ్డి, అరుణాచలం, మురళీమోహన్, తమ సిబ్బందితో కలసి మత్తుపై ఉక్కుపాదం మోపుతున్నారు. నానాటికీ డ్రగ్స్ బారినపడి మత్తుకు బానిసలై కుటుంబ వ్యవస్థను నిర్వీర్యపరుచుకుంటున్న దుస్థితి నుండి కౌన్సిలింగ్ ద్వారా యువతలో పరివర్తన తీసుకువచ్చి కుటుంబ వ్యవస్థను నిలబెట్టేందుకు "పోలీసుల ప్రయత్నం" చేపట్టారు. ఇందులో భాగంగా గంజాయిని నిర్మూలిద్దాం" పరీక్షను చేద్దాం - మత్తును వదిలిద్దాం" కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. చంద్రగిరిలోని వివిధ ప్రదేశాలు, కాలనీలకు చెందిన యువతతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన 100 మంది అనుమానితులకు గంజాయి వినియోగ పరీక్షలు నిర్వహించారు. 9 మంది యువకులకు గంజాయి వినియోగించినట్లు పాజిటీవ్ రావడంతో స్టేషన్‌కు తరలించి డిఎస్పీ కౌన్సిలింగ్ ఇచ్చారు. డబ్బు సంపాదించడంలో ఈజీ మనీకి అలవాటుపడిన కొంత మంది గంజాయి విక్రయదారులు వారి స్వలాభం కోసం మిమ్మల్ని మత్తుకు బానిసలను చేస్తున్నట్లు తెలిపారు. సమాజంలో గౌరవ మర్యాదలతో జీవించే మీ తల్లిదండ్రులకు మత్తుకు బానిసలైన పిల్లల వలన కలిగే నష్టాలను, అవమానాలను వివరించారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించి గంజాయికి, మత్తుపదార్థాలకు దూరంగా వుండాలని అన్నారు. గంజాయి మత్తులో విచక్షణ కోల్పోయి మీరు చేసే అసాంఘిక కార్యకలాపాలు మిమ్మల్ని జైలుకు పంపిస్తాయని హెచ్చరించారు. అనంతరం గంజాయికి, మత్తుకు దూరంగా వుంటామని యువతతో ప్రతిజ్ఞ చేయించారు. చంద్రగిరిలో ఎస్పీ నాయకత్వంలో డిఎస్పీ పర్యవేక్షణలో సిఐ సురేష్‌కుమార్ గంజాయి నిర్మూలనకు చేస్తున్న కృషి పట్ల సర్వత్రా ప్రశంసలు లభిస్తున్నాయి.

## ఎస్ఐఆర్ అత్యంత కీలకం, బిఎల్‌ఏ లదే కీలక పాత్ర

**వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కొరముట్ల**



రైల్వే కోడూరు అర్బన్,జూన్ 15 ప్రభాత వార్త.

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) అత్యంత కీలకమని, అప్రమత్తంగా ఉంటూ వైయస్సార్సీపీ సానుభూతి పరుల ఓట్లు ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించకుండా చూడాలని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. ఈరోజు రైల్వేకోడూరు వైఎస్సార్సీపీ కార్యాలయం నందు బిఎల్ఎలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈరోజు నుండి ప్రారంభమయ్యే సర్ కార్యక్రమంలో ప్రతి ఒక్క బిఎల్ఏ చురుగ్గా పాల్గొని, బిఎల్ఓ లతో సమన్వయం చేసుకోవాలన్నారు. మన సానుభూతిపరులకు సంబంధించిన ఎన్యుమరేషన్ పత్రాలను జాగ్రత్తగా నింపి బిఎల్ఏ లకు అందజేయాలన్నారు. దీంతోపాటు ఎన్యుమరేషన్ ఫామ్ ఇస్తేనే ఓటు ఉంటుందని లేకపోతే ఉండదన్న సంగతి ప్రతి ఒక్కరు దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. ప్రతి బూత్ పరిధిలో పార్టీ మద్దతుదారులకు సంబంధించి ఒక ఓటు కూడా తొలగకుండా జాగ్రత్త పడ్డాలన్నారు. మళ్లీ జగన్మోహన్ రెడ్డిని తిరిగి సీఎం చేసుకోవడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు.బూత్ లెవల్ ఏజెంట్లు ఈ సర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు తమ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు వెలగచర్ల శివప్రసాద్ రెడ్డి, సీనియర్ నాయకులు మాదినేని వెంకట రెడ్డి, జడ్పీటీసీ రత్నమ్మ, మాజీ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ సుబ్బరామ రాజు, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు నంద బాల,ఎంపీటీసీ సభ్యులు రవుఫ్, మల్లికార్జున,గని, వినోద్,ఏనమల మహేష్, రాజారెడ్డి , డివి రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**తాసిల్దార్ సిద్దేశ్వర రావు...**



ఓబులవారిపల్లి, 15 జూన్ ప్రభాతవార్త

ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం మార్గాలు చూపాలని ఇన్చార్జ్ తాసిల్దార్ సిద్దేశ్వరావు అన్నారు సోమవారం ఓబులవారిపల్లి తాసిల్దార్ కార్యాలయంలో ఆయన అధికారులు ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలను కార్యాలయం చుట్టూ తిట్టుకోకుండా శాఖా పరమైన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం మార్గాలు సోపాలన్నారు మొత్తం 11 వినతి పత్రాలు రాగా వాటిని శాఖపరమైన అధికారులకు పంపిణీ చేశామని వారం రోజులు వినతి పత్రాలకు సంబంధించిన ప్రజా సమస్యలు పరిష్కారం మార్గాలు చూస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ మల్లికార్జునరెడ్డి సీనియర్ అసిస్టెంట్ సాయి మండల సర్వే నాగలక్ష్మి వీఆర్వోలు పాల్గొన్నారు

## మూత్రపిండవ్యాధి బాధితునికి మానవతా సాయం

రైల్వే కోడూరు రూరల్, జూన్ 15 ప్రభాతవార్త



రైల్వే కోడూరు మండలంలోని రంగనాయకులపేటలో నివసిస్తున్న చిరంజీవికి మూత్రపిండా వ్యాధితో బాధపడుతున్న సమాచారం తెలుసుకున్న మానవత సంస్థ చైర్మన్ కె ప్రసాద్ వర్మ 5,000 వేల రూపాయల చెక్కును సోమవారం బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ వర్మ మాట్లాడుతూ అనా రోగ్యంతోను, ఆర్థిక ఇబ్బందులతోనూ బాధపడుతున్న బాధితులకు మానవతా సంస్థ చేదోడు వాదోడుగా ఉంటూ కొంతవరకు ఆర్థిక సహాయాన్ని అందజేయడంలో సంతృప్తినిస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఆర్ చెంగల్ రెడ్డి, వైద్య విభాగపు చైర్మన్ బాలకృష్ణ, ఆత్మీయ సహకార విభాగం చైర్మన్ ఎం చంద్రమోహన్ రాజు, విద్యా విభాగపు చైర్మన్ ఎస్ మస్తాన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌డీహెచ్ఆర్ డిగ్రీ కళాశాలలో రేపు ఉద్యోగ మేళా

**వివిధ కోర్సులు పూర్తి చేసిన వారికి ఉద్యోగ అవకాశాలు**
**ఉద్యోగార్థులకు సువర్ణావకాశం... బయోడేటాలతో హాజరు కావాలి**

తిరుపతి విద్య జూన్ 15 ప్రభాత వార్త

తిరుపతి నగరంలోని న్యూ బాలాజీ కాలనీలో ఉన్న ఎస్‌డీహెచ్ఆర్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 17వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు మెగా జాబ్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఏ. ఉష ఒక ప్రకటనలో తెలిపారు.2021 నుంచి 2026 సంవత్సరాల మధ్య డిగ్రీ పూర్తి చేసిన అన్ని కళాశాలలకు చెందిన విద్యార్థులు ఈ జాబ్ ఫెయిర్‌లో పాల్గొనవచ్చని ఆమె పేర్కొన్నారు. బీటెక్, బీఈ అన్ని విభాగాలు, ఎంబీఏ, ఎంసీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, బీఏ, బీజడ్‌సీ, బీసీసీఏ, బీసీఏ తదితర కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని తెలిపారు.ఉద్యోగ అవకాశాల కోసం ప్రముఖ సంస్థలైన సూథర్‌ల్యాండ్, సాగిలిటీ, ఫస్ట్‌సోర్స్, అలోరిక, అప్టారా, టెలి పర్ఫార్మెన్స్, ఒమేగా హెల్త్‌కేర్, ఆటోసెన్స్, పేస్, ఆల్‌సెట్ సంస్థలు ఈ మెగా జాబ్ ఫెయిర్‌లో పాల్గొననున్నట్లు వెల్లడించారు.ఆసక్తి గల అభ్యర్థులు తాము దరఖాస్తు చేసుకునే ప్రతి కంపెనీకి ప్రత్యేక బయోడేటాతో హాజరు కావాలని ప్రిన్సిపల్ ఉష సూచించారు.

## హోమ్ బేసిడ్ పాలేటివ్ కేర్, రోగికి ఇంటి వద్ద వైద్య సహాయం అవగాహన కార్యక్రమం



తిరుపతి హెల్త్, జూన్ 15, ప్రభాతవార్త

శ్రీ వేంకటేశ్వర వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకు, ప్రిన్సిపల్ డా. జి.రవి ప్రభు, రుయా ఆస్పత్రి అదనపు వైద్య విద్య సంచాలకులు, సూపరింటెం డెంట్ డా. బి.మనోహర్, ప్రోత్సాహంతో ఆధ్వర్యంలో హోమ్ బేస్డ్ పాలియే టివ్ కేర్ ఇంప్లిమెంటేషన్ రీసెర్చ్ ప్రాజెక్ట్ మొట్టమొదటి సారిగా 3 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పిహెచ్‌ఈలు) కేంద్రంగా ప్రారంభించబడుతున్నాయి. మొదటి విడత కార్యక్రమం తిరుపతి మంగళం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విజయవంతంగా ప్రారంభించబడగా, ప్రస్తుతం రెండవ విడత కార్యక్రమం చంద్రగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించబడింది. ఈ కార్యక్రమానికి ఎంఆర్‌హెచ్ఆర్‌యు నోడల్ ఆఫీసర్ డా. సునీత సిరిగిరి, ప్రాజెక్ట్ ప్రధాన ఇన్వెస్టిగేటర్, పాలియేటివ్ కేర్ ఇంచార్జ్, జనరల్ సర్జరీ ప్రొఫెసర్ డా. రోజారమణి, మార్గదర్శకత్వం వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అన్వేష్, డాక్టర్ వికాస్, డాక్టర్ వివేక్, రిటైర్డ్ గైనోకాలజిస్ట్ డా. భారతి పాల్గొని వైద్యులకు, వైద్య సిబ్బందికి శిక్షను ఇచ్చారు. ఇందులో భాగంగా హోమ్ బేస్డ్ పాలియేటివ్ కేర్ సేవలకు సంబంధించిన అవగాహన, ఇంటి వద్ద సంరక్షణ, రోజువారీ జాగ్రత్తలు మరియు గృహ ఆరోగ్య చిట్కాలపై రూపొందించిన ఐఈసీ చిత్ర పటాన్ని విడుదల చేశారు. చంద్రగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గత కొన్ని రోజులుగా హోమ్ బేస్డ్ పాలియేటివ్ కేర్ సేవలు అందించబడుతున్నాయి. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా చంద్రగిరి పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డా. శిరీష సమక్షంలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమం చంద్రగిరి పీహెచ్‌సీలో ఈ నెల 15న నుంచి 19వ తేది వరకు నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొని తమ వంతు సహకారాన్ని అందజేయనున్నారు. హోమ్ బేస్డ్ పాలియేటివ్ కేర్ సేవల ద్వారా దీర్ఘకాలిక మరియు మంచానికే పరిమితమైన రోగులకు వారి ఇంటి వద్దే సమగ్ర వైద్య, మానసిక మరియు సామాజిక సహాయాన్ని అందించడమే ఈ రీసెర్చ్ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.రిటైర్డ్ డా. భారతి, కూడా పాల్గొని తమ సేవలను అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పాలియేటివ్ కేర్ సేవలను మరింత విస్తరించేందుకు ఈ ప్రాజెక్ట్ ఉపయోగపడుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

పెనగలూరు, జూన్ 15 ప్రభాతవార్త

రైల్వే కోడూరు నియోజకవర్గం పెనమలూరు మండలం లో ఉన్నటువంటి ఏపీ మోడల్ స్కూల్లో మరియు జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరము లో ప్రవేశానికి మరియు 7.8.9 తరగతులలో మిగిలిన సీట్లు భర్తీకై దరఖాస్తులు ఆహ్వా నింప జరుగుతున్నాయి ఏడవ తరగతిలో రెండు సీట్లు ఎనిమిదో తరగతిలో నాలుగు సీట్లు తొమ్మిదో తరగతిలో ఒక సీట్లకు మాత్రమే భర్తీ చేయుటకు దరఖాస్తుల స్వీకరణ 20వ తేదీవరకు జరుగుతుంది. ప్రవేశ పరీక్ష 24తేదీన నిర్వహించబడుతుంది. ఎంపికైన స్కూలు విద్యార్థులు జాబితా 25 తేదీన ప్రకటిస్తారు. విద్యార్థులు తప్పనిసరిగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలి అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి మృతి

పుత్తూరు రూరల్, జూన్ 15 ప్రభాతవార్త:

విద్యుత్‌షాక్‌కు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం పుత్తూరు మండల పరిధిలో జరిగింది. స్థానికులు కథనం మేరకు... పుత్తూరు మండలం తొరూరు గ్రామానికి చెందిన శ్రీరాములు మామిడి తోటలో టేకు చెట్టు కొమ్మలు కత్తిరించేందుకు ఐదుగురు కూలీలు వెళ్లారు. అందులో జయంతిబాబు(44) టేకు చెట్టు కొమ్మ నరుకుతుండగా ప్రమాదవశాత్తు 33కేవీ లైన్‌పై పాఠంతో విద్యుత్ సాక్‌కు ఆయన మృతి చెందాడు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలియజేశారు.

# ఓటరు ముసాయిదా జాబితా సక్రమంగా నిర్వహించండి

## - తహసీల్దార్

సత్యవేడు, జూన్ 15 ప్రభాతవార్త:

ప్రతి ఓటరు ఎన్యుమరేషన్ ఫామ్ వివరాలను సమగ్రంగా నింపి సంబంధిత బీఎల్‌వోకి ఇస్తేనే ఓటర్ల ముసాయిదా జాబితాలో పేరు ఉంటుందని తిరుపతి జిల్లా సత్యవేడు తహసీల్దార్ శివప్రసాద్ స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సర్‌పై వివిధ రాజకీయ పక్ష నేతలతో ఆయన సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రక్రియలో అత్యంత కీలకమైన ఇంటింటి సర్వే జూన్ 15 నుంచి ప్రారంభం అవుతుందన్నారు. జూలై 14 వరకు నెల రోజుల పాటు కొనసాగే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్తారన్నారు. ప్రతి ఓటరుకు ఇస్తున్న రెండు ఎన్యుమరేషన్ ఫాంలో ఓటరు పేరు, ఫోటో గుర్తింపు కార్డు నంబరు, చిరునామా వివరాలతో పాటు ఓటరు పాత ఫోటో ముద్రించి ఉంటాయని ఆయన వివరించారు. మిగతా వివరాలను ఓటరు నింపాల్సి ఉందన్నారు. సమగ్రంగా వివరాలను నింపిన ఫామ్‌లను బీఎల్‌వోలే వచ్చి తీసుకుంటారన్నారు. ఒక వేళ ఇంట్లో ఎవరు లేక తలుపులు మూసి ఉన్న ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇంట్లో వేస్తారన్నారు. పైగా నెల రోజుల్లో ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇవ్వడానికి నింపిన వాటిని తిరిగి తీసుకోవడానికి మూడు సార్లు బీఎల్‌వోలు ప్రతి ఇంటికి వెళ్తారని ఆయన చెప్పారు. ఓటర్ల జాబితాలో పేరున్న వారు ఎన్యుమరేషన్ ఫామ్‌తో పాటు 2002 నాటి జాబితాలో వారి, కుటుంబీకుల వివరాలు పొందుపరచి ఇస్తే చాలు, ఇతర ప్రతాలేవీ అక్కర్లేదన్నారు. రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు(బీఎల్‌ఏ) ఒక్కొక్కరు గరిష్టంగా 50 ధృవీకరించిన ఫామ్‌లను బీఎల్‌వోలకు సమర్పించవచ్చన్నారు. 2002నాటి జాబితాలో పేరుంటు ఆ వివరాలు ఎన్యుమరేషన్ ఫామ్‌లో నింపాలన్నారు. ఒక వేళ అప్పటి జాబితాలో పేరు లేకపోతే వారి తల్లిదండ్రులు, భార్య భర్త, ఇతరత్రా కుటుంబీకులు సంబంధికుల పేర్లు ఎవరి ఉంటే వారి వివరాలు నమోదు చేయాల్సి ఉందన్నారు. వీటితో పాటు పుట్టిన తేదీ, ఆధార్, మొబైల్ నంబరు, తండ్రి, తల్లి పేరు, భార్య, భర్త పేరు, వారి ఏపిక్ నంబరు(అందుబాటులో ఉంటే) వివరాలు నింపి కొత్త కలర్ ఫోటోలు అతికించి బీఎల్‌వోకి ఇవ్వాలని ఆయన తెలిపారు. రెండు ఫామ్‌లలో ఒక దానిపై బీఎల్‌వోసంతకం చేసి దాన్నే రసీదుగా ఓటరుకు ఇస్తారన్నారు. దీని భద్రపరచుకోవాల్సిన బాధ్యత ఓటర్లపై ఉందన్నారు. పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫామ్‌లను ఓటర్లు జూలై 14 లోపు తిరిగి బీఎల్‌వోలకు సమర్పించాలన్నారు. ఈ ఫామ్‌లు వెనక్కి ఇవ్వనివారి పేర్లు జూలై 21న విడుదలయ్యే ముసాయిదా జాబితాలో పేర్లు ఉండే అవకాశం లేదన్నారు. అయితే ఎన్యుమరేషన్ ఫామ్‌లో దొంగ సంతకాలతో బీఎల్‌వోలకు సమర్పిస్తే క్రిమినల్ చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

సరైన విచారణ చేపట్టకుండా నోటీసు ఇచ్చి మాట్లాడే అవకాశం కల్పించకుండా జాబితానుంచి ఎవరి ఓట్లూ తొలగించే ప్రసక్తే లేదన్నారు. ఈఆర్‌వో నిర్ణయంపై అభ్యంతరం ఉంటే 15 రోజుల్లోగా జిల్లా మేజిస్ట్రేట్‌కి, 30 రోజుల్లోగా సీఈవోకి అప్పీలు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. ఇంటింటి సర్వే 21న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయడం జరుగుతుందని, అదే రోజు నుంచి ఆగస్టు 20 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలపై దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కొత్తగా ఓటరుగా చేరాలంటే ఫాం-6లో చిరునామా మార్పుకు ఫాం-8లో మృతులు, అనర్హుల పేర్లు తొలగింపుకు ఫాం-7లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉందన్నారు. అయితవ ఓటర్ల ధృవీకరణ ప్రక్రియ పూర్తయిన తరువాతనే ఇటువంటివి పరిశీలించడం జరుగుతుందన్నారు.

సెప్టెంబరు 22న ఓటర్ల తుది జాబితా ప్రచురిస్తారన్నారు. అందు వల్ల పారదర్శకంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను సహకరించాలన్నారు. ఈ సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు శివకుమార్ నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జిలు జడేరి బాబు, బాలరాజు, ప్రధాన కార్యదర్శి శివయ్య, దిలీప్, కోనయ్య, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిరంజన్‌రెడ్డి, బెల్ట్ రమేష్, పలువురు బూత్ లెవెల్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## థాయిమాంబాపురం గ్రామంలో డ్రైనేజీ తాగునీటి సమస్యలు పరిష్కరించాలి

**మున్సిపల్ కమిషనర్‌కి వినతి**




పుత్తూరు రూరల్, జూన్ 15 ప్రభాతవార్త:

సీపీఐ పార్టీ పుత్తూరుడివిజన్ సమితి ఆధ్వర్యంలో సోమవారం పుత్తూరు మున్సిపల్ కమిషనర్‌ని మున్సిపాలిటీ 3వ వార్డుకు చెందిన థాయిమాంబాపురం గ్రామంలో డ్రైనేజీ,తాగునీటి సమస్యలను పరిష్కరించాలని సీపీఐ నాయకులు కోరారు. వారు మాట్లాడుతూ ఎక్కడ బోరువేసినా రంగునీళ్ల వస్తుందని, మరో పక్క డ్రైనేజీ నీళ్ల కలర్ నీళ్ల చెరువులోకి వదిలేస్తున్నారని, దాని ద్వారా ఆనుకుని ఉన్న గ్రామం దుర్వాసనతో వెదజల్లుతున్నదని పిల్లలకు జ్వరాల బారినపడుతున్నారని తెలిపారు. చెరువులో చికెన్ షాపు, మటన్ షాపుల వ్యర్థాలను చెరువులో వేస్తున్నారని, దీంతో వాహనదారులకు ఇబ్బందిగా ఉందని చెరువు మరింత కలుషితంగా అవుతున్నదని తెలిపారు. చెరువు శుభ్రపరచి గ్రామప్రజలను కాపాడాలని వారు కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు కృష్ణారెడ్డి, జయరాం, ఏళుమలై, గణేష్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం




వడమాలపేట, జూన్ 15 ప్రభాతవార్త:

ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో చైల్డ్ రైట్స్ అండ్ యూ వారి సహకారంతో ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతి సంస్థ డైరెక్టర్ కె.వి.రమణ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ అనేది పేదరికంతో ముడిపడి ఉన్న సమస్య. పేదరికం పూర్తిగా నిర్మూలించబడిన నాడే దాంతో ముడిపడి ఉన్న అనేక సమస్యలు పరిష్కారమవుతాయి. క్షేత్ర స్థాయిలో ఉన్న వాస్తవాలను అన్ని డిపార్ట్‌మెంట్‌ల వారు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, వాస్తవాలను దాచడం ద్వారా ఎలాంటి ఉపయోగం లేదన్నారు. ప్రగతి సంస్థ ప్రతినిధి జయలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవంలో భాగంగా ప్రాజెక్టు పరిధిలో 3 రోజుల క్యాంపెయిన్‌ని ప్రారంభించడం జరిగింది. బాల కార్మిక వ్యవస్థ వల్ల కలిగే అనార్థాల గురించి, బాలల హక్కుల గురించి క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ క్యాంపెయిన్ ప్రారంభించామని మామండూరు చైతన్యపురం గురవరాజుపల్లి వెదుళ్ళ చెరువు, అన్నాస్వామిపల్లి, నాలుగు గ్రామాల్లో బాలల సంఘాల్లో, కమ్యూనిటీ సమావేశాలల్లో పంచాయతీ స్థాయిలో స్టేకె హోల్డర్స్‌తో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై వివిధ రకాల ఆలోచనలతో పని చేయాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పీహెచ్‌సీ సిబ్బంది, సంబంధిత ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ప్రగతి సిబ్బంది, కమ్యూనిటీ తదితరులు పాల్గొన్నారు.

## 36వ జానపద జాతీయస్థాయి నృత్య పోటీల పోస్టర్ ఆవిష్కరణ



తిరుపతి,జూన్ 15ప్రభాతవార్త:

రాయలసీమ రంగస్థలి తిరుపతి ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ కళాదర్బార్ 36వ వార్షిక శాస్త్రీయ జానపద జాతీయస్థాయి నృత్య పోటీల పోస్టర్ ఆవిష్కరణను సోమవారం బిజెపి నేత నవీన్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. రాయలసీమ రంగస్థలి గత 50 సంవత్సరాలుగా అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటూ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల మన్ననలను పొందడం అభినందనీయమనీ ఇలాంటి కార్యక్రమాలకు మహతి ఆడిటోరియం వేదికవ్వడం నగర ప్రజలకు గొప్ప వరం లాంటిదన్నారు. తిరుమల శ్రీవారికి శ్రీకృష్ణదేవరాయలకి ఉన్న ఆధ్యాత్మిక అనుబంధాన్ని నృత్య ప్రదర్శన ద్వారా నేటితరం యువతకు తెలియజేయడమే లక్ష్యంగా రాయలసీమ రంగస్థలి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.

హిందూ సనాతన ధర్మం యొక్క గొప్పదనాన్ని, సాంప్రదాయ ఆచారాలను అందించేలా రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కే ఎన్ రాజాతో పాటు ఇతర కమిటీ సభ్యులు కృషి చేయడం శుభ పరిణామం అన్నారు. మహతి ఆడిటోరియంలో ఈనెల 26 నుంచి 28 వరకు మూడు రోజులపాటు జరిగే శ్రీకృష్ణదేవరాయ కళాదర్బార్ నృత్య పోటీలకు ఆంధ్ర తెలంగాణ బీహార్ కర్ణాటక ల నుంచి అనేకమంది కళాకారులు తరలివస్తున్నారని, నగర ప్రజలంతా విచ్చేసి ఈ నృత్య ప్రదర్శనను విజయవంతం చేయాలని నవీన్ కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్‌రెడ్డి, వ్యవస్థాపక కార్యదర్శి కేఎన్ రాజ, సభ్యులు జీవీకే ప్రసాద్,తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, ఎస్ మస్తాన్, లోకప్రభాకర్ నాయుడు,కిషోర్ రాయల్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్పీడీసీఎల్ సిఎండికి 63 వినతులు



తిరుపతి, జూన్ 15 ప్రభాతవార్త:

ఎస్పీడీసీఎల్ సంస్థపరిధిలోని తొమ్మిదిజిల్లాల నుండి డయల్ యువర్ సిఎండి కార్యక్రమానికి 63 వినతులు అందాయి. పలువురు వినియోగదారులు రూఫ్ టాప్ సోలార్ అంశంపై మాట్లాడారు. ఈ అంశంపై సిఎండి సమాధానమిస్తూ సంస్థ పరిధిలో వినియోగదారుల గృహాలపై దశలవారీగా సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు పనులను పూర్తి చేస్తామని తెలిపారు. విద్యుత్ వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని సిఎండి శివశంకర్ తెలిపారు.

# శ్రీకాళహస్తి డివిజన్

## రెండేళ్లలో కూటమి అద్భుత పాలన



శ్రీకాళహస్తి, జూన్ 15 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పార్టీ కార్యాలయం నందు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల కాలం పూర్తి అయిన సందర్భంగా ప్రజలకు నమ్మకం అభివృద్ధి సంక్షేమం అందజేసిన అంశాలపై సర్ కార్యక్రమంపై ఉమ్మడి పార్టీలకు చెందిన నాయకులు తో కలిసి ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో తెలుగుదేశం బిజెపి,జనసేన నాయకులతో కలిసి సోమవారం పాల్గొన్నారు. కార్యక్రమాలను పట్టణ అధ్యక్షుడు విజయకుమార్ నాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ కుమార్, శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టెసాయి ప్రసాద్, ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నెల్లూరు అర్బన్ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు గుంచారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు జి.విజయ కుమార్నాయుడు, శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు రంగినేని చెంచయ్యనాయుడు,మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణయాదవ్,తొట్టంబేడు మండల పార్టీ అధ్యక్షుడు రవిశ్య మునిరాజా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ



ఏర్పేడు, జూన్ 15 ప్రభాతవార్త: ఏర్పేడు ఉన్నత పాఠశాల నందు 10వ తరగతి విద్యార్థులకు దినపత్రిక పుస్తకాలు, కలములు సోమవారం అందించారు. రిటైర్డ్ అధ్యాపకులు ఆనందరెడ్డివే ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చిందేపల్లి ద్రాక్షాయణి అమ్మవారి సిద్దేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త అయిన గంగులపూడి గిరిధర్ రెడ్డి చేతుల మీదుగా అందజేసారు. గిరిధర్రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఆధ్యాత్మిక భావనలు కలిగి ఉంటే భావి భారత పౌరులుగా ఎదగటానికి ఎంతో అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయ రాలు మని లక్ష్మి, ఉపాధ్యాయ ఉపాధ్యాయిని బృందం తోపాటు ఎమ్మార్పీ వెంకట ముని రెడ్డి పాల్గొన్నారు .

## ఫిన్లాండ్ పర్యటనకు బాలు



తొట్టంబేడు, జూన్ 15 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన టీచర్లకు అంతర్జాతీయ శిక్షణ ఇచ్చే లక్ష్యంతో విదేశీ పర్యటనకు అవకాశం కల్పించారు. ఇందులో భాగంగా దిగువ సాంబయ్య పాళెం ఫౌండేషన్ పాఠశాల ఉపాధ్యాయుడు కయ్యూరు బాలసుబ్రమణ్యం ఫిన్లాండ్ పర్యటనకు ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో అమరావతిలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమం లో బాలు పాల్గొన్నారు. మూడు దశల్లో అంతర్జాతీయ స్థాయి శిక్షణ ఇవ్వనున్నట్లు సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు శిక్షణ శిబిరంలో తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన విద్యాశాఖ మంత్రి లోకేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాల్ట్ కోఆర్డినేటర్ వి. సతీష్ రెడ్డి, ఎస్సీఈఆర్టీ, సమగ్ర శిక్ష సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఒకేషనల్ జూనియర్ లెక్చరర్లకు ప్రమోషన్లు



శ్రీకాళహస్తి,జూన్15 ప్రభాతవార్త: నాన్టీచింగ్ ప్రమోషన్లలో పదోన్నతులు పొందిన జూనియర్ లెక్చరర్లను సంఘం సోమవారం సత్కరించారు. ఎన్నో ఆందోళనల తరువాత ఉమ్మడి ప్రభుత్వంలో యూనియన్ అభ్యర్థనను పరిగణలోకి తీసుకుని ప్రమోషన్లు కల్పించారన్నారు. ఉమ్మడి చిత్తూరుజిల్లాలో ప్రమోషన్లు పొందిన వారిలో పార్వతి, దీప్తి, శిరీష, అపర్ణ, అశ్విని, భాస్కర్, కిషోర్, శివకుమార్లు పదోన్నతులు పొందారు. వారిని సోమవారం యూనియన్ అధ్యక్షులు విశ్వేశ్వర్ంరెడ్డి సారథ్యంలో అభినందనలు తెలుపుతూ సత్కరించారు. తమ మొరను ఆలకించి ప్రయోషన్లు అవకాశం కల్పించినందుకు విద్యాశాఖ మంత్రి నారాలోకేష్, కమిషనర్ రంజిత్బాషా, సురేష్బాబులకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలను బాగుచేయండి



తొట్టంబేడు జూన్ 15 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలను బాగుచేయాలని మండల యువ నాయకుడు కలవగుంట భరత్రెడ్డి అన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల దుస్థితిని మార్చాలని, విద్యావ్య వస్థను బలోపేతం చేయాలని కోరుతూ సోమవారం ఆయన తొట్టంబేడు మండల విద్యాశాఖాధికారి భారతికి వినతి పత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నేడు పేద విద్యార్థులు పాడుబడిన పాఠశాలల్లోనే చదువుకోవాల్సి న దుస్థితి ఏర్పడిందని, అధికారులు తక్షణమే స్పందించి నిధులు విడుదల చేసి, ఆగిపోయిన పాఠశాలల నిర్మాణాలను పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు. పాఠశాలల విలీనం పేరుతో విద్యాసంస్థలను మూసి వేసే పరిస్థితులు తీసుకురావడం విచారకరం అన్నారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద విద్యార్థులు చదువుకు పూర్తిగా దూరమయ్యే ప్రమాదం పొంచి ఉందన్నారు. శీను, రామ్,గోపి,సతీష్ మరియు భరత్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ ఢీకొని బాలుడు మృతి

తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్కే కళ్యాణ మండపం సర్కిల్ సమీపంలో జరిగిన ప్రమాదంలో వైష్ణవినగర్కు చెందిన శశాంక్(16) మృతి చెందాడు. ముందు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి ట్రాక్టర్ ఢీకొనడంతో ప్రమాద స్థలంలోనే బాలురు ప్రాణాలు కోల్పోయాడు. బాలుడు బంధువుల ఫిర్యాదు మేరకు తిరుచానూరు ఎస్సై అరుణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## యువకుని ఆత్మహత్య!

బ్యుచ్చినాయుడు కండ్రిగ జూన్ 15 ప్రభాతవార్త: మండలంలోని ఎస్సీ హాస్టల్ ఎదురుగా ఉన్న చెట్టుకు ఉరి వేసుకుని ఓ యువకుడు ఉమాశంకర్ (35) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం తెల్లవారుజామున సుమారు 5 గంటల సమయంలో చెట్టుకు ఉరి వేసుకుని ఓ వ్యక్తి మృతి చెందినట్లు సమాచారం అందడంతో సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టామన్నారు. మృతుడు నగరి ఉమాశంకర్ (35) గా గుర్తించారు. అతను కేవీబీ పురం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన వెంకటయ్య కుమారుడని పోలీసులు నిర్ధారించారు. ఆత్మహత్య సంబంధించిన కారణాలు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై హరిప్రసాద్ తెలిపారు.

## బ్యాట్మెంటన్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం

శ్రీకాళహస్తి, జూన్ 15 ప్రభాతవార్త: తిరుపతిలో చిత్తూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ కార్యవర్గ సమావేశం నిర్వహించినట్లు అధ్యక్షులు లాయర్. వెంకటస్వామి, సెక్రటరీ పసుపులేటి బాలాజీ తిరుపతి నిర్వహించినట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశమునకు అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో శ్రీకాళహస్తిలో మునిపెన్నడు జరగని విధంగా సీనియర్ స్త్రీ పురుషుల జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించడానికి కార్యవర్గ సభ్యులందరూ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ జాతీయ స్థాయి పోటీలలో దేశం లోని అన్ని రాష్ట్రాల స్త్రీ మరియు పురుషులు జట్లు అదే విధం గా ఇండియన్ రైల్వేస్ జట్లు కూడా పాల్గొనడం జరుగుతుంది. స్త్రీ, పురుషులు 750 మంది, ఆఫీసియల్స్ 250 మంది,1000 మంది ఈ జాతీయ ఛాంపియన్ షిప్ నందు పాల్గొంటున్నారు.

## యోగా సాధనతో ఆరోగ్యవంతమైన జీవనానికి శ్రీకారం



తిరుపతి విద్య, జూన్ 15 ప్రభాతవార్త: యోగాంధ్ర-26 కార్యక్రమంలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానములు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగ-తి.తి.దే. ఆరోగ్యానంద కార్యక్రమం 9వ రోజు శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సి. ప్రకాశ్ బాబు మాట్లాడుతూ, యోగా అనేది ఆరోగ్యకరమైన జీవనశైలికి బలమైన పునాది అని అన్నారు. ప్రతిరోజూ యోగాసనాలు, ప్రాణాయామాలు చేయడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని తెలిపారు. యోగ ద్వారా ఆరోగ్యం - సేవ ద్వారా ఆనందం అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, యోగాను తాత్కాలిక కార్యక్రమంగా కాకుండా జీవితాంతం కొనసాగించే అలవాటుగా మార్చుకోవాలని ఆయన సూచించారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యా, సేవా రంగాల్లో మరింత సమర్థవంతంగా పనిచేయగలమని పేర్కొన్నారు. అనంతరం అధ్యాపకులు, ఆఫీస్ సిబ్బంది, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులతో కలిసి యోగాసనాలు, సూర్యనమస్కారాలు, ప్రాణాయామాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకుడు రవి ,డా. సి.ఎల్. చెన్నారెడ్డి, ఈ .లోకేష్ రెడ్డి, వి. ప్రసన్న లక్ష్మి శ్రీ, ఎన్. వరలక్ష్మి శ్రీ,ఏం మధు,పి ప్రసాద్, సోమశేఖర్ చిన్నకేశవులు ,మహేశ్వరయ్య ,అనురాధ,యశోద ,విజయలక్ష్మి శ్రీ,రేవతి,చంద్రిక బాయ్ ,కృష్ణకిశోర్,వాసుదేవులు నాయుడు ,శ్రీనివాసులు నాయుడు,శ్యాం కుమార్,యమున ఇతర అధ్యాపకులు, ఆఫీస్ సిబ్బంది, హాస్టల్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా సాగింది.

# ఓటర్ల జాబితాల సవరణకు 'సర్' కార్యక్రమాలు




శ్రీకాళహస్తి,జూన్ 15 ప్రభాతవార్త: ఓటర్ల జాబితాల సరవరణకు ఎన్నికల కమిషనర్ ఆదేశాలతో ప్రభుత్వోద్యోగులు ఇంటింటి వద్దకు పరిశీలనకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో ప్రతి ఓటరు సహాకరించాలని ఓ వైపు అధికారులు,మరో వైపు రాజకీయ పార్టీలు అవగాహన కల్గిస్తూ సమావేశాలు నిర్వహించారు. ఈ ప్రక్రియకు సంబంధించి నాలుగు కేటగిరీలుగా విభజించారు. ఈ మేరకు అవగాహనతో ఓటరు ఏ కేటగిరికి సంబంధించిన వారో వారు ఏం చేయాలో సుమారు నెల రోజుల పాటు అవగాహన కల్పించారు. ప్రస్తుతం ఓటర్ల జాబితాలతో పరిశీలనకు శ్రీకారం చుట్టారు.

మొదటి కేటగిరి: 1987 జూలై1కి ముందు పుట్టినవారు మరియు 2003 ఓటరు జాబితాలో పేరు ఉన్న వారు. వీరు వచ్చిన వారికి ఎలాంటి డాక్యువమెంట్లు చూపాల్సి న అక్కర్లేదు. పాత ఓటరు జాబితా సరిపోతుంది. కేటగిరి 2లో 1987జూలై 1కి తరువాత పుట్టిన వారు. పౌరసత్వం లలేదా తల్లిదండ్రుల జన్మస్థలం లలేదా నివాసం సర్టిఫికేట్లను అందించాల్సి ఉంటుంది. 2004 డిసెంబర్1కంటే ముందు పుట్టిన వారు. తమ సొంత డాక్యుమెంట్లను తండ్రి లేదా తల్లి డాక్యుమెంట్లు ఏదో ఒకటి. 2003 జాబితాలో ఉంటే చాలు. నాల్గవ కేటగిరి 2004 డిసెంటర్ 1 తరువాత పుట్టిన వారు. వీరు జనన సర్టిఫికేట్తోపాటు తండ్రి డాక్యుమెంట్లు తో పాటు తల్లి డాక్యుమెంట్స్ను తప్పని సరిగా జతచేయాలి.

**సమర్పించాల్సిన 11 డాక్యుమెంట్లు:**

కేంద్ర ఎన్నికల కమిషనర్ జారి చేసిన అధికారిక సమాచారంలో 11 డాక్యుమెంట్లలో ఏదో ఒకటి చాలు. ప్రభుత్వోద్యోగి లేదా పెన్షనర్ ఐడి కార్డు, 1987 జూలై 1 కంటే ముందు జారి చేసిన ఐడి కార్డు, ప్రభుత్వం లేదా బ్యాంకు పోస్ట్ ఆఫీస్ లేదా ఎల్ఐసి జారి చేసింది. అలాగే జనన సర్టిఫికేట్ సమర్థ అధికారి జారి చేసినది. పాస్పోర్టు, 10వతరగతి లేదా డిగ్రీ సర్టిఫికేట్ గుర్తింపు పొందిన బోర్డు/ యూనివర్సిటి జారి చేసిన సర్టిఫికేట్, శాశ్వత నివాసధృవీకరణ పత్రం(రాష్ట్ర అధికారి జారి చేసినది) అటవీ హక్కుల పత్రం,కులధృవీకరణ పత్రం (ఓబిసి,ఎస్సి, ఎస్టి, ఇడబ్ల్యుయస్) సమర్థ అధికారి జారి చేసినది. ఎన్ఆర్సి ఉన్న చోట మాత్రమే. ఫ్యామిలి రిజిస్టర్,ఇల్లు/భూమి కేటాయింపు పత్రం ప్రభుత్వం జారి చేసినది ఆధార్కార్డు గుర్తింపు కోసం మాత్రమే. పౌరసత్వ ఆధారం కోసం ప్రైవాటిలో ఏదో ఒకటి చూపాలి. జూలై 10వరకు అధికారులు ఇంటింటి వచ్చి పరిశీలిస్తారు. జూలై 11 డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల జూలై 12 పేరు లేకపోతే క్లెయిమ్ అభ్యర్థన సమర్పించాలి. జూలై 15న తుది జాబితా ప్రచురింపబడుతుందని కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. సర్ముఖ్య ఉద్దేశ్యం 18 సంవత్సరాల నిండిన కొత్త ఓటర్లను ఓటరు జాబితాలో చేర్చటం, చనిపోయిన వారి పేర్ల తొలగించటం,వలస వెళ్ళి పోయిన వారి పేర్లు తొలగించటం. ఒకే వ్యక్తికి రెండు లలేదా అంతకంటే ఎక్కువ చోట్ల ఉన్న డూప్లికేట్ ఓట్లు తొలగించటం కుటుంబసభ్యుల వివరాలు పాత డేటా మరియు అధికారిక రికార్డులతో ఓటరు వివరాలు పోల్చటం,పారదర్శక మరియు ఖచ్చితమన ఓటరు జాబితా సిద్ధం చేయటం కొత్త ఓటరు నమోదుకు ఫారం-6,అభ్యంతరాలు ఉంటే ఫారం 7 సవరణలుంటే ఫారం 8సమర్పించాల్సి ఉంటుంది ఈ నెలలో వారంలో ఒక రోజు వివిధ రాజకీయ పార్టీలకు వివరాలు తెలుపబడుతాయని పేర్కొన్నారు.

## నేడు బిసి సంఘాల ఆత్మీయ సమావేశం

శ్రీకాళహస్తి,జూన్ 15 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో మంగళవారం సాయంత్రం 4గంటలకు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసినట్లు శాసనసభ్యుడు బొజ్జల సుధీర్రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఆది నుంచి బిసిలు వెన్నుదన్నుగా ఉంటున్నారని వివరించారు. నేడు కూటమి ప్రభుత్వం కూడా బిసిల అభ్యున్నతికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ సమావేశానికి బిసి నాయకులు కూటమి కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని సుధీర్రెడ్డి పిలుపు నిచ్చారు.

## శివయ్య సేవలో జాయింట్ కలెక్టర్ పూజలు



శ్రీకాళహస్తి,జూన్ 15 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ గోవిందరావు పూజలు జరిపించుకున్నారు. ఆయనకు దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఇఓ వవెంకటేశులు, ప్రోటోకాల్ ఎఇఓ లోకేష్బాబు, ఎపిఆర్ఓ లోకేష్బాబు,ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు. ఇఓ ఆదేశాలతో టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, ఆలయ పర్యవేక్షకులు సి.నాగభూషనంయాదవ్, విఆర్ఓ శివకుమార్ తదితరులు పర్యవేక్షించారు.

## కమిషనర్ గారూ...వీధి దీపాలు వెలగటం లేదు!



శ్రీకాళహస్తి,జూన్ 15 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్గా కెవి కృష్ణారెడ్డికి వీధుల్లో వీధీపాలు వెలగటం లేదని, మురుగునీటి కాలువలు పారటం లేదని ప్రజలు మొరబెట్టుకున్నారు. కొందరు ఫోన్లో మరి కొందరు కార్యాలయానికే వచ్చి ఫిర్యాదులు అందించారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు కమిషనర్ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు తన ఛాంబర్లో నిర్వహించారు. వచ్చిన ఫిర్యాదులను వెంటనే మున్సిపల్ శాఖలోని సంబంధిత అధికారులకు అందిస్తూ పరిష్కరించి తనకు నివేదిక అందించాలని కోరినట్లు కమిషనర్ కృష్ణారెడ్డి సూచించారు.

## పరశురామేశ్వరుని సేవలో బుల్లితెర దర్శకుడు



ఏర్పేడు,జూన్ 15 ప్రభాతవార్త: గుడిమల్లంలో వెలసిన ఆనందవల్లి సమేత పరశురామేశ్వరుని సేవలో సోమవారం బుల్లితెర దర్శకుడు కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. వారికి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బత్తలగిరినాయుడు, ఆలయ ఇఓ మునిశేఖర్ ఆదేశాలతో వేదపండితులు అర్చకులు దర్శనం ఏర్పాటు చేసారు. బుల్లితెర దర్శకుడు వేణు కుటుంబసభ్యులతో పరశురామేశ్వరుని దర్శించుకున్నారు. ఆలయ చరిత్రను అడిగితెలుసుకున్నారు. ఆలయ అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందించారు.

## కేర్ ఇన్సూరెన్స్ ద్వారా 5లక్షలు ఆర్థిక సహాయం




బుచ్చినాయుడు కండ్రిగ, జూన్ 15 ప్రభాతవార్త : కేర్ ఇన్సూరెన్స్ ద్వారా 5లక్షలు ఆర్థిక సహాయంను ఏపీజీబీ ఆర్ఎం కామేశ్వర రావు సోమవారం బుచ్చి నాయుడు కండ్రిగ గ్రామానికి చెందిన సుధాకర్కు ఐదు లక్షల కేర్ ఇన్సూరెన్స్ పాలసీ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుచ్చినాయుడు కండ్రిగ చెందిన కె.రామమ్మ డిసెంబర్ 2025లో ప్రమాదంలో మరణించగా నామినీ ఆయన భర్త సుధాకర్ 5లక్షల చెకు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ యస్. హజరత్ రావు, బ్రాంచి మేనేజర్ వెంకట రమణ, ఏపియం మునెయ్య, బ్యాంక్ సిబ్బంది, ఇన్సూరెన్స్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## మామిడిగుంటలో మొబైల్ ఐసీటీసీ వైద్య శిబిరం

### -స్టెప్స్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మొబైల్ ఐసీటీసీ క్యాంప్



తొట్టంబేడు, జూన్ 15 ప్రభాతవార్త: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు జిల్లా ఎయిడ్స్ నివారణ సంస్థ ఆదేశాల మేరకు, స్టెప్స్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సోమవారం తొట్టంబేడు మండలం మామిడిగుంట గ్రామంలో మొబైల్ ఐసీటీసీ క్యాంపు నిర్వహించారు. ఈ శిబిరం ద్వారా గ్రామ ప్రజలకు దీర్ఘకాలిక వ్యాధులైన బీపీ, షుగర్, హెచ్ఐవీ, సిఫిలిస్ పట్ల అవగాహన కల్పించారు. అదేవిధంగా బీపీ, షుగర్, సిఫిలిస్, హెచ్ఐవీ నిర్ధారణ ఇతర రక్త పరీక్షలను ఉచితంగా నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో కాసారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా మాధవ్, స్టెప్స్ ప్రాజెక్టు మేనేజర్ భాస్కర్ ఆరోగ్య సిబ్బంది, ఔట్రీచ్ వర్కర్స్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేసుకున్నారు.

## యూరియాను రైతులకు అందుబాటులో ఉంచండి



బుచ్చినాయుడు కండ్రిగ, జూన్ 15 ప్రభాతవార్త: యూరియాను రైతులకు అందుబాటులో ఉంచాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా కోశాధికారి మామిడి ధనుంజయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ధనుంజయలు మాట్లాడుతూ యూరియా కొరత వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం యూరియా కార్డులను మంజూరు చేస్తూ యూరియాను అందుబాటులో తీసుకురావడం లేదని విమర్శించారు. ఒకవైపు మరణించిన రైతులు వారి, కుటుంబ సభ్యులు పంటలు పెట్టి యూరియా కొరకు వెళితే భూయజమాని మరణించాడు యూరియా ఇవ్వలేము అని అధికారులు చెప్పడం దారుణమన్నారు. మరణించిన రైతు కుటుంబాలు కూడా యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

## కమ్మకొత్తూరు శ్మశాన సమస్యను పరిష్కరించండి




శ్రీకాళహస్తి, జూన్ 15 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని కమ్మకొత్తూరు గ్రామానికి అనాదిగా ఉన్న శ్మశాన సమస్యను పరిష్కరించాలని సీపీఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి విజ్ఞప్తి చేశారు. స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద కమ్మ కొత్తూరు గ్రామ ప్రజలతో కలిసి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన చేపట్టారు వీరికి మద్దతు తెలిపిన అనంతరం గంధం మణి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం సిద్ధించి 80 ఏళ్ళు కావస్తున్నా నేటికీ దళితవాడలు శ్మశానాలకు నోచలేదని వాపోయారు. కమ్మకొత్తూరు గ్రామం ఏర్పడి 150 ఏళ్ళు దాటిపోతున్నా శ్మశాన స్థలం, దారి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు 200 కుటుంబాల వారు అంత్యక్రియల సందర్భంగా అంతిమ కష్టాలు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల కింద స్థలాన్ని సమీకరించి, అన్ని రకాల మౌలిక వసతులు మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ ఏవోకు వినతిపత్రం అందజేశారు. కేవీపీఎస్ నాయకులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, బాలగురవయ్య, కృష్ణయ్య, టీ.గురవయ్య, గురునాథం, రాజా, సుబ్రమణ్యం, గున్నయ్య, శివప్రసాద్, హరేరామయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి మిత్రకెట్లను సరఫరా చేయాలి:ఎస్ఎఫ్ఐ



శ్రీకాళహస్తి, జూన్ 15 ప్రభాతవార్త: నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వబడుల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే విద్యా మిత్ర కిట్లను పూర్తి స్థాయిలో సరఫరా చేయాలని ఎస్ఎఫ్ఐ శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి చుట్టు గురవయ్య విజ్ఞప్తి చేశారు. ఎస్ఎఫ్ఐ నేతలు సోమవారం పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, బాబూ అగ్రహారం మున్సిపల్ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. పూర్తి స్థాయిలో విద్యామిత్ర కిట్లు పంపిణీ చేయకపోవడంపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. కేవలం పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు మాత్రమే 50 శాతం మేర పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా యూనీ ఫామ్, బెల్టు, షూల సరఫరాకు మరో నెల రోజుల సమయం పట్టే పరిస్థితి ఉందనీ, ప్రభుత్వం వెంటనే స్పందించాలని సూచించారు. గంగాధర్, భువనేష్, గురవయ్య పాల్గొన్నారు.

## డిసిసిబి పరిశీలన



తొట్టంబేడు, జూన్ 15 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం తంగేళ్లపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు ఆప్కాబ్ ఎండి రామకృష్ణ సందర్శించి కార్యాలయంలో జరుగుతున్న కంప్యూటరైజేషన్ ఈ ఆర్పి అండ్ ఈఓడి జన ఔషధ కేంద్రం, ఎరువుల విక్రయం, గోల్డ్ స్ట్రాంగ్ రూమ్, నిర్మాణంలో ఉన్న పెట్రోల్ బంకును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ సీనియర్ మేనేజర్ ప్రవీణ్ కుమార్రెడ్డి, డిసిసిబి మేనేజర్ సాయి రాజశేఖర్,సూపర్వైజర్ రమేష్, సంఘ సీఈఓ పప్పు. చిరంజీవిరెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే లక్ష్యంగా డిసిసిబి ముందడుగు

### - చైర్మన్ అమాస రాజశేఖర్రెడ్డి



చిత్తూరు, జూన్ 15 ప్రభాతవార్త: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు రైతు సంక్షేమమే లక్ష్యంగా ముందడుగు వేస్తోందని డిసిసిబి ఛైర్మన్ అమాస రాజశేఖర్రెడ్డి అన్నారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సమావేశ భవనంలో సోమవారం ఛైర్మన్ అమాస రాజశేఖర్రెడ్డి అధ్యక్షతన డిసిసిబి సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఛైర్మన్ అమాస రాజశేఖర్రెడ్డి మాట్లాడుతూ బ్యాంకు ద్వారా రైతు తీసుకున్న రుణాలను ఓటిఎస్ రూపంలో చెల్లించడానికి సిద్ధమైన వారికి రాయితీ కల్పిచడం జరుగుతుందన్నారు. 105 సంవత్సరాల చరిత్ర కల్గిన చిత్తూరు డిసిసిబి బ్యాంకు గత మూడు నెలల కాలంలో రూ.23.39 కోట్ల అధిక ఆదాయం ఆర్జించిందన్నారు. ఇతర వాణిజ్య బ్యాంకుల తరహాలో డిసిసిబి సైతం అన్ని రకాల రుణాలు అందిస్తోందన్నారు. అలాగే బ్యాంకు ఉద్యోగు సంక్షేమంకు సైతం పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో డిసిసిబి బ్యాంకు నికర ఆదాయం రూ.23.39 కోట్లు సాధించిందని, బ్యాంకు బైలాను అనుసరించి ఈ ఆదాయంను ఆరు విభాగాలకు వివిధ పద్దుల్లో కేటాయించడం జరిగిందన్నారు. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరానికి బ్యాంకులో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు పెర్ఫామెన్స్లింక్డ్ ఇన్సెటివ్ స్కీమ్ కింద 30 రోజుల వేతనం చెల్లించడానికి సమావేశం ఆమోదించింది. అలాగే బ్యాంకులో విధులు నిర్వహిస్తున్న వేజ్ రివిజన్ సెటిల్మెంట్ పీరియడ్ 2022-2027 సంవత్సరాలకు సంబంధించి కొత్త వేతనం, వేజ్ రివిజన్ అరియర్స్ చెల్లించడానికి సమావేశం ఆమోదించింది. జిల్లా సహకార అధికారి లక్ష్మీ, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సిఇఓ శంకర్బాబు, జిఎంలు, డిజిఎంలు, ఎజిఎంలు, సహకార సంఘాల పర్సన్ ఇన్ఛార్జీలు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన మాజీ మంత్రి రోజా



పుత్తూరు (నగరి), జూన్ 15 ప్రభాతవార్త : ఇటీవల అకాల మరణం చెందిన వ్యక్తుల కుటుంబాలను పర్యాటక శాఖ మాజీ మంత్రి ఆర్.కె.రోజా సోమవారం పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. పట్టణంలోని శ్రీ సరస్వతి స్కూల్ యజమాని మనోహర్రెడ్డి అల్లుడు మునిశేఖర్రెడ్డి ఇటీవల మృతి చెందారు. ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి, కష్టకాలంలో కుటుంబ సభ్యులకు ధైర్యం కలగాలని ఆకాంక్షించారు. కె.వి.ఆర్.పేటలోని నగరి మునిసిపల్ మాజీ కౌన్సిలర్ గంగాధర మొదలియార్ చిన్న కోడలు వెన్నెల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి ఇంటికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ తరపున అండగా వుంటామని భరోసా ఇచ్చారు. అలాగే నగరి రూరల్ మండలం వైసిపి నాయకుడు రమేష్రెడ్డి అల్లుడు వివేక్ ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు. కార్వేటినగరం మండలం ఒత్తులూరు గ్రామంలోని వాళ్ల ఇంటికి వెళ్లి వివేక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. కార్యక్రమాల్లో తిరుపతి మహిళా యూనివర్శిటీ మాజీ వైస్ఛాన్సలర్ జమున, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.